## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:289 | మంగళవారం, మే 20 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# రైతులకు సోలార్ పంపు సెట్లు..

## సోలార్ విద్యుత్ మిగిలితే ప్రభుత్వానికి అమ్ముకోవచ్చు:





మాచారం: అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఇందిర సౌర గిరి జల వికాస పథకం ప్రారంభించారు. ఐదేండ్లలో రూ.12,600 కోట్లు ఖర్చు చేసి, ఆరు లక్షల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చి 2.10 లక్షల మంది చెంచులు, ఆదివాసీలు, గిరిజనులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చెప్పారు. అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆనాడు చెప్పానని, నిధులిచ్చే బాధ్యత తనదని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ప్రతీ మూలకు నీరందాలని ఆకాంక్షించారు.

మిగతా 2లో

- అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఇందిర సౌర గిరి జల వికాస పథకం ప్రారంభించారు. ఐదేండ్లలో రూ.12,600 కోట్లు ఖర్చు చేసి, ఆరు లక్షల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చి 2.10 లక్షల మంది చెంచులు, ఆదివాసీలు, గిరిజనులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చెప్పారు. అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆనాడు చెప్పానని, నిధులిచ్చే బాధ్యత తనదని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ప్రతీ మూలకు నీరందాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.




2లో

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఓఎంసీ కేసు దోషులు



2లో

## సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ లేఖ

అమరావతి: ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్‌తో జరిగిన ఒప్పంద సమావేశాన్ని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ లేఖ రాశారు. ఒప్పందం కోసం చంద్రబాబు చూపిన చొరవను అభినందించారు. "బృందంతో ఢిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. మంచి వాతావరణంలో చంద్రబాబుతో సంప్రదింపులు జరిపాం. వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి, పేదల విద్య, ఆరోగ్యంపై ఒప్పందం చేసుకోవడాన్ని అభినందిస్తున్నా" అని బిల్‌గేట్స్ లేఖలో పేర్కొన్నారు.



మిగతాది 2లో




## నల్లమల డిక్లరేషన్ తప్పకుండా అమలు చేస్తాం

- రూ.1000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు.
- ప్రజలపై ప్రేమ ఉన్న ప్రభుత్వాలే ఇలాంటి పథకాలు అమలు చేయగలవని అన్నారు.
- ఇవి పథకాల ఆరంభం మాత్రమేనని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని చెప్పారు.
- ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలను విమర్శించినట్లేనని అన్నారు.
- గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ఒక్కసారైనా విద్య గురించి ఆలోచించిందా అని ప్రశ్నించారు.



మిగతాది 2లో

## కాళేశ్వరం ఆనకట్టల విచారణ కమిషన్ గడువు పొడిగింపు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన న్యాయవిచారణ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పెంచింది.



2లో

## అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాల మీదా దృష్టిపెట్టాలి: కేటీఆర్



2లో

## సిద్దిపేటలో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యం

- పట్టణంలోని ఖాదర్‌పుర వీధిలో నివసించే ఓ కుటుంబంలోని ఐదుగురు అదృశ్యమయ్యారు.



2లో

# సంపాదకీయం

## రాష్ట్రాలపై స్వారీకే రాష్ట్రపతి లేఖ

రాజ్యాంగపరమైన అనిశ్చిత పరిస్థితికి కారణమవుతున్న ఒక సుదీర్ఘ సమస్యపై అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన నిర్దేశం చేస్తే దాని అమలుకు చర్యలు తీసుకోవడం జరగాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. గవర్నర్ల పాత్రపై సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు బదులు అలా తీర్పునిచ్చే అధికారం ఉందా లేదా తేల్చమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వారా శరవేగంగా 14 ప్రశ్నలు సంధింపజేసింది. పేరుకు రాష్ట్రపతి రాసిందైనా ఈ వ్యవహారం మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే జరిగింది. రాజ్యాంగపరంగా కూడా భారత రాష్ట్రపతి అలంకార ప్రాయమైన అధినేత మాత్రమే. ఏప్రిల్ 8వ తేదీన గవర్నర్ల విషయమై సుప్రీంకోర్టు తీర్పు రాగా ఆ మరుసటి రోజునే కేంద్రం దానికి ఎలా విరుగుడు చేయాలనే మంతనాలు ప్రారంభించింది. అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇంకా న్యాయశాఖ ప్రతినిధులతో విస్తారంగా చర్చలు సాగించారు. చివరకు మే ఏడవ తేదీ నాటికి రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు సమర్పించే ప్రశ్నావళి ప్రస్తావనను ఖరారు చేశారు. మొదట ఈ తీర్పుపై సమీక్ష కోరాలా లేక మరింత విస్తృత ధర్మాసనం కోరాలా అని తర్జనభర్జనలు జరిపారు. రాజ్యాంగం 143(1) అధికరణం కింద రాష్ట్రపతి పేరిట సలహా కోరడమే ఉపయోగకరమని నిర్ణయానికి వచ్చారు. ఎందుకంటే రాష్ట్రపతి కోరిన అంశాన్ని పరిశీలించడానికి ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేయటం పరిపాటి అయితే అసలు ఈ అంశంపై అభిప్రాయం చెప్పాలా వద్దా అని కూడా సుప్రీంకోర్టు తన నిర్ణయానికి తాను రావచ్చు. ఉదాహరణకు బాబ్రీ మసీదు/రామ జన్మభూమి వివాదంలో విధ్వంసం తర్వాత పి.వి.నరసింహారావు ప్రభుత్వం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరింది. అయితే ఈ విషయంలో తాము అభిప్రాయం చెప్పగలిగింది లేదని, రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ధారించింది.

### గత ఉదాహరణలు

1960లో సి జాబితాలోని రాష్ట్రాల ప్రతిపత్తిపై సూచనలు కోరింది కేంద్రం. పాకిస్తాన్‌తో ప్రాదేశిక భూభాగంపై ఒప్పందం చేసుకోవచ్చునన్న విషయం 1951లో సుప్రీంకోర్టు అభిప్రాయం కోరింది. 1978లో ఎమర్జెన్సీ తర్వాత ఆ అత్యాచార కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయవచ్చునా అన్న అంశంపై అభిప్రాయం కోరింది, వీటిపై చెప్పడం లేదా ఒకటి రెండుసార్లు నిరాకరించటం జరిగింది. రాజ్యాంగం 142 అధికరణం ప్రకారం సుప్రీంకోర్టు మాత్రమే అందులోని నిబంధనల అమలుకు చెల్లుబాటుపై తుది మాట చెప్పవలసి ఉంటుంది. రాజ్యాంగ మౌలిక స్వభావం అన్న తీర్పు తర్వాత ఇది మరింత బలపడింది. అదే సమయంలో 143(1) అధికరణం రాష్ట్రపతికి సుప్రీంకోర్టు అభిప్రాయం కోరే అధికారం ఇస్తుంది. కాకపోతే ప్రస్తుతం ద్రౌపది ముర్ము పంపిన ప్రస్తావన కేవలం రాజ్యాంగ నిబంధనల అనువర్తింపుకే కాక రాజకీయ సంఘర్షణకు కూడా రాజ్యాంగ ప్రతిష్టంభనకు కూడా దారితీసే ప్రమాదం ఉంది.

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది బిల్లులను అంతులేని జాప్యంతో అట్టి పెట్టుకోవడం సుప్రీంకోర్టు విచారించింది. తమ ముందుకు వచ్చిన బిల్లులపై మూడు మాసాలలోగా ఆమోదం లేదా నిరాకరణ చేయవలసి ఉంటుందని తేల్చి చెప్పింది. ఒకవేళ రాష్ట్రపతి పరిశీలనకు పంపేట్లయితే అప్పుడు కూడా మూడు మాసాల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించింది. దాంతో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఎలా ఆదేశాలిస్తుందని దీనిపై చాలామంది అభ్యంతరాలు లేవనెత్తారు. ఇప్పుడు రాష్ట్రపతి పంపిన 143(1) ప్రస్తావన కూడా అలాంటి ప్రశ్నలే ముందుకు తెచ్చింది. రాజ్యాంగం 200, అధికరణం గవర్నర్ పరిధిని చెప్తుంది. 21వ అధికరణం శాసనసభ ఆమోదించిన బిల్లుల అంగీకారం ముద్ర గురించి చెప్తుంది. ఇందుకు సంబంధించి మరి ఏ విధమైన నిర్దేశాలు లేనప్పుడు మూడు మాసాలలోనే పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఎలా చెప్తుందనేది ప్రశ్నల సారాంశం.

### పెత్తనానికి పగ్గాలు

వాస్తవానికి చాలా మంది వాదిస్తున్నట్టు ఇక్కడ సుప్రీంకోర్టు రాష్ట్రపతి లేదా గవర్నర్‌లను ఏం చేయాలో ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో ఆదేశించలేదు. తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవడానికి మూడు మాసాల వ్యవధి ఉండాలని మాత్రమే చెబుతున్నది. ఈ విధంగా చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని నొక్కి వక్కాణించేదే కానీ అందుకు భిన్నంగా చెప్పింది కాదు. ఈ గడువు కూడా గతంలో ఇందిరా గాంధీ హయాంలో సర్కారియా కమిషన్, వాజ్‌పేయి హయాంలో పూంచ్ కమిషన్ లకు ఆధ్వర్యం వహించిన మాజీ న్యాయమూర్తులు చెప్పిందే. ఇంతకంటే సూటిగా గతంలో రెండు మూడు సందర్భాల్లో ఉన్న అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రపతి విధివిధానాలపై నిర్దేశాలు ఇచ్చాయి. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో రాష్ట్ర ప్రభుత్వాల రద్దు, రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించి అప్పటివరకు జరిగిన ఏకపక్ష పోకడలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. మరణశిక్ష పడిన ఖైదీల క్షమాభిక్ష దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడానికి కూడా నిర్ణీత గడువును సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఆ తీర్పు తర్వాత అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ శరవేగంగా నిర్ణయాలు తీసుకోవటం మనం చూశాం. అప్పుడెప్పుడూ లేని అభ్యంతరం ఇప్పుడే ఎందుకు వచ్చినట్టు!

ఈ ప్రస్తావన పంపడానికి ముందే ఉపరాష్ట్రపతి జగదీప్ కోర్టుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతిని తక్కువ చేయటంలా చిత్రించారు. ఆయన మాటలు కేంద్రం వైఖరికి ప్రతిధ్వనులేనని ఇప్పుడు స్పష్టం అవుతున్నది. మోడీ హయాంలో అనేక రాష్ట్రాలలో నియమితులైన గవర్నర్లు అత్యుత్సాహంతో ప్రత్యక్ష రాజకీయ పాత్ర పోషిస్తూ అపర సైంధవుల్లా బిజెపి యేతర ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కేరళలో ఆరిఫ్ మహ్మద్ ఖాన్, తమిళనాడులో ఆర్.ఎన్.రవి, తెలంగాణలో లోగడ తమిళి సై, బెంగాల్‌లో ఇదే జగదీప్ ధంకర్, త్రిపురలో తథాగత రారు వంటి గవర్నర్లు కేంద్రం ఏజంట్లుగా వ్యవహరించారు. అన్నిచోట్లా లెక్కలేనన్ని బిల్లులు కదలిక లేకుండా పడి ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలోనూ గవర్నర్ల దుర్వినియోగం, ప్రభుత్వాల రద్దు జరిగినప్పటికీ మోడీ పాలనలో ఒక విధంగా అది పరాకాష్టకు చేరింది. ఎడతెగని ఈ సంఘర్షణకు సుప్రీంకోర్టు నిర్దేశం స్వస్తి పలుకుతుందని అందరూ ఆశించారు కానీ రాష్ట్రపతి పదవిని ఉపయోగించుకుని కేంద్రం అందుకు చక్రం అడ్డువేస్తున్నది. ఈ విధంగా తన నిరంకుశ ఏకపక్ష పెత్తనాన్ని సాగించుకోవడమే బిజెపి ఉద్దేశంగా స్పష్టమవుతుంది. సమాఖ్యతత్వం భారత రాజ్యాంగం మౌలిక లక్షణాల్లో ఒకటైనప్పుడు ప్రజలు ఎనుకున్న ప్రభుత్వాలను శాసనసభల నిర్ణయాలను గౌరవించటం రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం అందుకు పూర్తి భిన్నంగా కేంద్రీకత పద్ధతిలో ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే మోడీ, ఒకే మతం అన్న తరహాలో నడుస్తున్న విపరీత పరిస్థితికి ఇది తాజా ఉదాహరణ. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిగా వారు చెబుతున్న రాష్ట్రపతి స్థానాన్ని ఉపయోగించుకొని రాజ్యాంగంపైన దాడికి తెర తీయడం మోడీ వ్యూహం. ఇప్పుడు దీనివల్ల అమలు ఆగిపోతుందనే సందేహం చాలా మందిలో ఉంది. కేంద్రం కోరుకునేది కూడా అదే. అనాలోచితంగా దీన్ని సుప్రీంకోర్టు సీమోల్లంఘన చేసినట్టు చిత్రించడం వాస్తవాలను తలకిందులు చేయటమే. అనేక అధ్యయనాలు, నివేదికలు నిబంధనలు ఉటంకిస్తూనే సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. ఆ తీర్పులోనే దాని అభిప్రాయం వుంది.

### సంధి దశలో కీలక కేసులు

ఈ విషయంలో తుది నిర్ణయం ఎలా ఉంటుందని అంశం అట్టిపెట్టి ప్రస్తుత సందర్భాన్ని తీసుకుంటే మరింత తీవ్రమైన రాజకీయ సంకేతాలు గోచరిస్తాయి. మే 14వ తేదీన నూతన ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ బి.ఆర్.గవారు ప్రమాణ స్వీకారం చేశారు. నవంబర్ 23వ తేదీ వరకు మాత్రమే ఆరు నెలల పాటు ఆయన పదవిలో ఉంటారు. గతంలో ఆయన 'న్యూస్ క్లిక్' కేసులను, ఢిల్లీ మాజీ మంత్రి శిశోడియా, తీస్తా సెతల్వాడ్ తదితర కేసులలో ప్రాథమిక హక్కులకు అనుకూలమైన తీర్పునిచ్చారు. ఎన్నికల బాండ్ల రద్దు తీర్పులో పాలుపంచుకున్నారు. రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో ఉపశమనం ఇచ్చారు. తన కుటుంబ నేపథ్యం బట్టి రాహుల్ కేసు విచారణ నుంచి తప్పుకుంటాననంటే కేంద్రం అడిగిన మేరకు కొనసాగారు. మొత్తంపై సిజెఐ గవారు సామాజిక న్యాయం ప్రాథమిక హక్కులకు అనుకూలంగా అనేక తీర్పులు ఇవ్వడం, ఆ ధర్మాసనాల్లో ఉండడం సంభవించింది. వ్యక్తిగతంగా ఆయన రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడైన ఆర్కే గవారు కుమారుడు. యుపిఎ

## సిద్దిపేటలో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యం

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట పట్టణం: పట్టణంలోని ఖాదర్‌పుర వీధిలో నివసించే ఓ కుటుంబంలోని ఐదుగురు అదృశ్యమయ్యారు. శనివారం ఉదయం నుంచి వారు కనిపించట్లేదు. ఫోన్లను ఇంట్లోనే వదిలేసి వెళ్లారు. స్థానికులు, బంధువులు ఏదైనా ఊరికి వెళ్లారని అనుకొని ఊరుకున్నారు. కానీ, రెండ్రోజులైనా వారి జాడ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరబత్తిని బాలకిషన్‌కు అప్పులు ఉన్నాయని, తనకు డబ్బులు ఇచ్చేవారు ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు లేఖ రాసి పెట్టారని బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలకిషన్ తండ్రి జనార్దన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీష కనిపించట్లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వారి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఏసీపీ మధు తెలిపారు.

## అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాల మీదా దృష్టిపెట్టాలి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: అందాల పోటీల మీదే కాదు.. అగ్ని ప్రమాదాల మీద కూడా దృష్టి పెట్టాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అగ్ని ప్రమాదాల్లో మరో ప్రాణం పోకుండా ప్రభుత్వం చూడాలన్నారు. చార్మినార్ పరిధి గుల్జార్‌హౌజ్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని ఆయన పరిశీలించారు. తాను రాజకీయంగా మాట్లాడటానికి ఇక్కడికి రాలేదని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు.


"రూ.5 లక్షల పరిహారం ఇవ్వడం కాదు.. ప్రాణాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబసభ్యులకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ముఖ్యమంత్రే హోంమంత్రి కాబట్టి ఘటనా స్థలానికి వస్తే అధికారులు ఇంకా బాగా పనిచేస్తారు. వేసవి కాలం వచ్చే ముందు అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి.. కానీ నీళ్లు లేవు. సిబ్బందికి సరైన మాస్కులు లేవని తెలిసింది. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం దురదృష్టకరం. హైదరాబాద్‌లో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదం. నిన్నటిరోజు దుర్భరమైన రోజు.. బాధితులు, మృతుల కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణనాతీతం" అని కేటీఆర్ తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ లేఖ

మొదటిపేజీ తరువాయి

ఇటీవల దిల్లీలో బిల్‌గేట్స్‌తో సమావేశమైన చంద్రబాబు ఏపీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించినట్లు భేటీ అనంతరం చంద్రబాబు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## పథకాలు, పౌరసేవలపై ఆకస్మిక తనిఖీలు: చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం మార్గనిర్దేశం చేశారు.

## నల్లమల డిక్లరేషన్ తప్పకుండా అమలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

నల్లమల డిక్లరేషన్ ను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. నాగర్ కర్నూల్ లో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం ప్రారంభం సందర్భంగా మాట్లాడిన భట్టి..నల్లమల డిక్లరేషన్ నాలుగేండ్లు అమలు చేసి తీరుతామని చెప్పారు. దీని వల్ల గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నల్లమల డిక్లరేషన్ ఫలితాలు ప్రజలకు చూపిస్తామన్నారు. తాము కల్లారా చూసిన సమస్యలే ఈ నల్లమల డిక్లరేషన్ అని అన్నారు.

సభలో మాట్లాడిన భట్టి. .12వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాస పథకం తెచ్చాం.. దేశంలోనే గర్వించ దగ్గ గొప్ప కార్యక్రమం. గతంలో అడవి భూములపై గిరిజనులకు హక్కులు లేవు

రాష్ట్రంలోని గిరిజన కుటుంబాలకు ఇది శుభదినం. భూమి కోసం,భుక్తికోసం దశాబ్దాలుగా కొనసాగిన పోరాటం ఇది. గిరిజన కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. సంపద సృష్టిస్తాం..ప్రజలకు పంచుతాం. రూ.1000కోట్లతో రాజీవ్ యువ వికాసం తీసుకొచ్చాం. ఈపథకాలు మామూలు ప్రభుత్వాలు చేయలేవు. ప్రజలపై ప్రేమ ఉన్న ప్రభుత్వాలకే ఇది సాధ్యం. ఈపథకాలు ఆరంభం మాత్రమే..ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలను విమర్శించినట్లే. పదేళ్లు పాలించిన పార్టీ ఒక్కసారైనా విద్యగురించి

## రైతులకు సోలార్ పంపు సెట్లు..

మొదటిపేజీ తరువాయి

గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల పథకంతో మీ బతుకుల్లో మార్పు తెస్తామని సభకు హాజరైన గిరిజనులకు సీఎం రేవంత్ మాట ఇచ్చారు. 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా 6.69 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడమే లక్ష్యమని సీఎం రేవంత్ చెప్పారు. పొలాల్లో సోలార్ పంపుసెట్లతో మీకు ఆదాయం వస్తుందని, సోలార్ విద్యుత్ మిగిలితే ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు వివరించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు సోలార్ పంపు సెట్లు అందజేస్తామని, 100 రోజుల్లో అచ్చంపేటలో సోలార్ పంపుసెట్లు రైతులకు ఇస్తామని సీఎం రేవంత్ చెప్పారు.

సోలార్ పంపుసెట్లలో అచ్చంపేటను దేశానికే ఆదర్శంగా మారుస్తామని సీఎం చెప్పారు. చెంచులందరికీ 10 రోజుల్లో ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రం చెప్పిందని, శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నామని సీఎం హర్షం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని -సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆడ బిడ్డలను పెట్రోల్ బంకుల యజమానులను చేశామని, రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పనిచేద్దామని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది.

చురుగ్గా నైరుతి రుతుపవనాలు

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఓఎంసీ కేసు దోషులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఓబులాపురం మైనింగ్ (ఓఎంసీ) కేసులో దోషులుగా ఉన్న నలుగురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ మంజూరు చేయాలంటూ మాజీ మంత్రి గాలి జనార్దనరెడ్డి, బీబీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్, అలీ ఖాన్ పిటిషన్లు దాఖలు చేశారు. తమను దోషులుగా తేల్చేందుకు సరైన ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఇప్పటికే మూడున్నరేళ్లపాటు జైల్లో ఉన్నామని తెలిపారు. విచారణ సందర్భంగా గతంలో బెయిల్ మంజూరు చేసినప్పుడు ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. ఇప్పుడు బెయిల్ మంజూరు చేసినా నిబంధనలకు లోబడి ఉంటామని పిటిషనర్లు పేర్కొన్నారు.

ఓఎంసీ కేసులో ఈనెల 6న నాంపల్లిలోని సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. గాలి జనార్దనరెడ్డితో పాటు బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్‌ను దోషులుగా తేల్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వారంతా చంచల్‌గూడ జైల్లో ఉన్నారు.

## కాళేశ్వరం ఆనకట్టల విచారణ కమిషన్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీవల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## పాక్ టార్గెట్‌లో గోల్డెన్ టెంపుల్.. గీత కూడా పడనివ్వని భారత ఆర్మీ

వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు



%మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. "పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు" అని మేజర్ జనరల్ వెల్లడించారు.

'నేను ఏడీ గన్.. శత్రువు కనిపిస్తే లేపేస్తా'.. వీడియో పోస్టు చేసిన ఇండియన్ ఆర్మీ

'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

# పట్టణంలో నిర్వహించే అభివృద్ధి పనులను వేగంగా చేయించండి

● జిల్లా కలెక్టర్ ను కోరిన పిసిసి ప్రధాన కార్యదర్శి :- పోత్నక్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణంలోనీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది అట్టి పనులను పూర్తి చేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరిని వల్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విమర్శలకు గురై ప్రజలు అవస్థలకు గురవుతున్నారు ఇట్టి అంశంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు గారిని కలిసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా పట్టణ అభివృద్ధి పనుల విషయంలో డబల్ బెడ్ రూమ్ లు ప్రభుత్వ సొమ్మంతా దుర్వినియోగంకి గురవుతున్నాయి నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లోని



అన్నిటిని ఆకతాయిలో పూర్తిగా విధాంసం చేస్తున్నారు అధికారులకు పట్టి పరింపు లేకుండా ఉన్నది,అదేవిధంగా భువనగిరి పట్టణంలో చరిత్రమైన రహదారి బంగ్లా దానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు చేపట్టగానే భువనగిరి రహదారి బంగ్లా మరమతుల కొరకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది దానిని అట్టి కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా సగంలోని ఆపివేసి రహదారి బంగ్లాకు తాళం వేయడంతో అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అని అన్నారు అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి రోడ్లపై చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చి వాళ్లకు ఉపాధి కల్పిస్తూ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బొమ్మయిపల్లి శిధిల వ్యవస్థలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హై టెన్షన్ వైర్లను ఇందిరానగర్ లోని ఇరుకైన గల్లీలలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పై నమ్మకం వచ్చే విధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులతో వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ పిట్టల బాలరాజ్ దాసరి మధు బట్టు మహేందర్ సిరిపంగ శివలింగం ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బైపాస్ రింగ్ రోడ్డు కోసం ప్రజల నుండి ప్రభుత్వం తీసుకున్న ప్లాట్ల స్థలాల భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సబ్ కలెక్టర్ వినతి పత్రం అందజేసిన సిపిఎం



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే20)**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో బైపాస్ రోడ్డు కోసం పేద ప్రజల నుంచి ప్రభుత్వం ప్లాట్ల స్థలాలు తీసుకొని నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది భూ బాధితులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారు అని ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల నుంచి అభివృద్ధి పనుల చేస్తున్నమని గొప్పలు చెప్పుకుంటూ ప్రజల దగ్గర నుండి ప్లాట్ల స్థలాలు అక్రమంగా దౌర్జన్యంగా తీసుకొని తాండూర్ లో బైపాస్ రింగ్ రోడ్ కోసం కోకట్ అంతారం చెంగోల్ మిగతా గ్రామాల ప్రజల నుండి ప్లాట్ల స్థలాలు తీసుకొని నష్టపరిహారం ఇవ్వకుండా భూ బాధితులకు అన్యాయం చేస్తుంది గతంలో ఉన్న ప్రభుత్వం ప్రజల నుండి భూములు తీసుకొని బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యానికి గురి చేసినారు.అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూ బాధితులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా భూములు తీసుకొని కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకుండా భూములు, ప్లాట్లు కోల్పోయిన వారిని ప్రభుత్వాలు మోసం చేస్తూ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వారిని అధికారులు పట్టించుకోకుండా ప్రజలకు డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తూ భూ బాధితులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ అధికారుల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్లాట్లు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేశారు భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించలేక పోతే ప్లాట్లు కోల్పోయిన బాధితులు,సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి ఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్, సిపిఎం నాయకులు బాలస్వామి,సురేష్ ప్లాట్ల బాధితులు యాసిన్ రమేష్, శ్రీనివాస్,బాల్ రెడ్డి,వెంకటమ్మ, రాజు,నర్సింలు,వెంకటేష్, అశోక్,అనంతమ్మ,శేఖర్ తధీతరులు పాల్గొన్నారు.

## ఈరోజు తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే20)**


20-05-2025 మంగళవారం నాడు మధ్యాహ్నం 3:00 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయుటకు నిశ్చయించడమైనది.కావున నియోజకవర్గ పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,చైర్మన్లు,వైస్ చైర్మన్లు,ముఖ్య నాయకులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ సెల్ నాయకులు,మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులతో పాటు సోషల్ మీడియా సోదరులు పాల్గొనగలరని పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి : సామాజిక కార్యకర్త కర్నె రవి.

● జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం.

**మణుగూరు,జన సముద్రం న్యూస్, మే 19.**

పినపాక నియోజక వర్గం పరిధిలో ఇటీవలి కురిసిన అకాల వర్షాల వలన తడిచిన ధాన్యాన్ని తరుగు లేకుండా రైతుల నుండి కొనుగోలు చేసి ఆదుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం కలెక్టరెట్ లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, ఐ కేపి, సహకార సంఘాల ద్వారా ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సత్వరమే కొనుగోలు చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, కొనుగోలును వేగంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరో వైపు మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాల్కు రెండు నుంచి 4కిలోల వరకు తగ్గిస్తున్నారని ఆగ్రహం



వ్యక్తంచేశారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు.తను చేసిన విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ అధికారులను ఆదేశించారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని ప్రారంభించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని విమర్శించారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి.

**బూర్గంపాడు, జన సముద్రం న్యూస్, మే 19.**

సిపిఎం పార్టీ బూర్గంపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పిస్తూ జోహార్ కామ్రేడ్ సుందరయ్య మీ ఆశయాలను సాధిస్తాం అంటూ పూలదండ వేసి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు జోహార్లు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందరయ్య గురించి ఎంత చెప్పిన తీరని లోటు అని , సొంత గ్రామంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు భూమి లేని పేదలకు భూమిని పంచాలి కూలీ రేట్లు పెంచాల అని పట్టుపట్టాడని,రేట్లు పెంచితే తర్వాత భూమిని పంచాలని వారు డిమాండ్ చేస్తారని వాదన భూస్వాముల నుంచి వచ్చింది, కానీ ఆయన కూలి పెంపు పోరాటం చేసి ఆ తర్వాత భూమి పంపిణీ కోసం కూడా తిరుగుబాటు చేశాడని, తన పేరులో



సుందర రామ్ రెడ్డి అనే పేరును తొలగించుకొని సుందరయ్యగా మారాడని జాతీయోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో 1946 నుంచి 51 వరకు జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించాడన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు భయ్యా రాము, బత్తుల గోపాలరావు ,మురళి, వీరన్న ,హనుమంతు ,శ్రీనివాసు , ప్రదీప్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పది ఏండ్ల బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు

● ఒకే ఎన్నిక విధానం నిరంకుశ మైనది

● యుద్ధం వద్దు శాంతి కావాలనే వారు దేశద్రోహుల

● సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు


**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

బీజేపీ నిరంకుశ విధానం విడనాడి పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ని సాధన స్కూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ విషయం లో నియంతృత్వ వైఖరి అవలంబిస్తుందని అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో నిన్న హైదరాబాద్ లో అవగాహన సభ పెట్టారని దానికి కేంద్ర మంత్రి ఆన్లైన్ లో హాజరయ్యారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకే ఎన్నిక విధానం అసాధ్యం అన్నారు.రాజుల పరిపాలన దిశగా బీజేపీ అడుగులేస్తోందని విమర్శించారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం పై జరిగే నష్టాన్ని ఆయన వెళ్ళడించారు.పహాల్గం ఉగ్రదాడి విషయం లో బీజేపీ



విధానం తానే పాలక వర్గం తానే ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. ఉగ్రదాడీ విషయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాల్సిన సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్,తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీ ల నుండి హాజరయ్యే ప్రతినిధులను బీజేపీ నిర్ణయిన్చడం ఏంటని వారు ప్రశ్నించారు. బీజేపీ సర్కారు వైఫల్యం కారణంగానే ఉగ్ర దాడి జరిగిందని ఆరోపించారు.ఉమ్మడి రాష్ట్రాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే ఎయిమ్స్ లో సరైన వసతులు లేవని బీబీనగర్ ఎయిమ్స్ ను ఆయన స్వయానా సందర్శించినట్లు తెలియజేసారు.శానిటేషన్ రోగులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని స్థానిక కేంద్ర మంత్రులు ఎయిమ్స్ ను పట్టించుకోపోవడం విచారకరం అన్నారు.ఈ మీడియా సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అన్నం పెట్టే రైతులే ప్రమాదాలకు కారణం కావొద్దు




● రైతులు రోడ్ల పైన ధాన్యం ఆరబోయకండి...

● రైతులు సహకరించకుంటే కేసులు తప్పవు

● హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 19**

దేశానికే అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావద్దని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి రైతులను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సోమవారం హుజురాబాద్ లోని తన కార్యాలయంలో రోడ్లపై రైతులు ఆరబోసిన ధాన్యం వలన కలిగే ప్రమాదాలపై ఆయన మాట్లాడారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ధాన్యం రోడ్లపై పోయకుండా సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపై ధాన్యం విలువ చేయడంతో రాత్రి వేళలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే రోడ్లపై ఆరబోసిన ధాన్యంతో ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా గుర్తు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో రైతులు కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరపోసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం నిల్వల వల్ల ప్రమాదాలు జరిగితే అనవసరంగా కేసుల పాలు అవుతారని హెచ్చరించారు. ఇకపై రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని అరబోయకూడదని, ఒకవేళ ఎవరైనా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే కేసులు కూడా పెడతామని అన్నారు. రైతులపై పోలీసులకు చాలా గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని రైతులు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి : సామాజిక సేవకులు కర్నే బాబురావు.



**జన సముద్రం న్యూస్, మణుగూరు, మే 19.**

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం. మణుగూరు ఏరియా సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ వర్కర్లుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయనీ సంబంధిత కాంట్రాక్టర్, సూపర్వైజర్, కొంతమంది సింగరేణి ఎండి ఆదేశాలను జిల్లా కలెక్టర్, ఏరియా జిఎం ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా గుట్టు చప్పుడుగా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. తెర వెనుక వారికి నచ్చిన వారికి ఉపాధి కల్పిస్తున్నారనీ అధికారులు ఈ విషయాన్ని పసి కట్టలేక పోతున్నారన్నారన్నారు. జిల్లా కలెక్టర్, మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ స్పందించి సంబంధిత ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ కి తగు ఆదేశాలు జారీ చేయాలని భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# "మా భూమి మాకే" అంటూ భౌరంపేట రైతుల గోస

- రైతుల లావణ్య పట్టా హక్కుల కోసం బీజేపీ డిమాండ్
- భూ భారతిలో చేర్చి పాస్‌బుక్కులు ఇవ్వాలంటూ వినతి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (మే.19)**
జనసముద్రం న్యూస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండలం భౌరంపేట్ గ్రామం సర్వే నెంబర్ 166 లో గల 316 ఎకరాల లావణ్య పట్ట భూమి 136 మంది రైతులకు కేటాయించడమే కాకుండా టిడిపి హయాంలో పట్టా పాసుబుక్కులు ఇవ్వడ కూడా జరిగింది.కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2016లో ధరణిలో 136 మంది రైతుల పేర్లు నమోదు చేయకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మరియు అప్పటి రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం మరియు ప్రస్తుత భూభారతి వెబ్ సైట్లో అర్హులైన 136 మంది లావణ్య పట్టా పాస్ బుక్ రైతుల పేర్లు నమోదు చేయాలని పూర్తి ఆధారాలతో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో రైతులు మరియు బిజెపి నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.రైతులు మాట్లాడుతూ మా నిధులు మా నీళ్లు మా భూములు మాకే అని పోరాడి సాధించుకున్న తెలంగాణలో భౌరంపేట్ 166 సర్వే నెంబర్ లో 2014 వరకు రైతులకు హక్కులు ఉండి 2015 తరువాత రైతుల హక్కులు తొలగించడం చాలా బాధాకరం.నాడు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మరియు నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేయడం జరిగింది.గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినాము. ధరణిలో చేర్చి లావణ్య పట్టా పాసుబుక్కుల వస్తే రైతు బంధు, రైతు రుణాలు,కనీసం రైతు చనిపోతే రైతు భీమా ఐన వస్తుంది అని ఎన్నో ఆశలతో ఎప్పుడు వెళ్లినా వారం,పది రోజులలో పని అయిపోతుంది అని చెప్పి కాలయాపన చేసి మాకు అన్యాయం చేశారని అధికారుల వద్ద రైతులు తీవ్ర ఆవేదన చెందారు.దీనిపై అధికారులు స్పందిస్తూ మీ మండలంలో మీ గ్రామం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తామని,అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉంది మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు.అనంతరం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మారడం,పథకాలు మారడం,ధరణి తీసేసి భూ భారతి ఏర్పాటు చేయడం ఎంత వరకు రైతులకు ప్రయోజనం ఉంటుందో చూడాలని,దీని వలన ఇప్పుడైనా మా రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్,బీజేపీ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,అరుణ్ రావ్,శ్రీనివాస్ రెడ్డి,రాము,ఎన్ శ్రీపాల్ రెడ్డి,రైతులు వై శ్రీనివాస్ రెడ్డి,తలారి రాము,ఎం జీతయ్య,బాలాగారి బలరాం,కొమ్ము వీరయ్య,సిహెచ్ జీతయ్య,దుర్గేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కోసం కదిలిన రామ భక్తులు



- ఘనంగా శ్రీరామ మందిర పునర్నిర్మాణ భూమి పూజ
- ఆలయ పునర్నిర్మాణానికి కమిటీ సభ్యులు ఒక్కక్కరు 50 వేలు విరాళం
- దాతలు సహకరించాలనీ కమిటీ సభ్యుల విజ్ఞప్తి

**జనసముద్రం ప్రతినిధి తాండూర్ (మే20)**
తాండూర్ పట్టణం ఇందిరానగర్ లోని శ్రీరామ మందిర పునర్నిర్మాణానికి కమిటీ సభ్యులు స్థానిక రామ భక్తులు పూనుకున్నారు.ఆదివారం దేవాలయ ప్రాంగనంలో ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ ఘనంగా నిర్వహించారు.భూమిపూజ సందర్భంగా స్థానికుడు వెల్డర్ గోపి తానా వంతు విరాళ%శీ%గా 50వేలను అందజేసారు.ఆలయ కమిటి సభ్యులు సైత%శీ% ఒక్కక్కరు తమ వంతుగా 50 వేలు విరాళంగా ప్రకటించారు.వారితో పాటు తాండూరుర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బివిజి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ దేవాలయ పునర్నిర్మణానికి 2 లక్షలు విరాళం ప్రకటించారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతు చాల యెల్లుగా ఇందిరానగర్ రామ మందిర పునర్నిర్మాణానికి కృషి చేయదం జరిగిందని ఇందులో భగంగా ఆదివారం భూమి పూజ నిర్వహించడం జరిగిందిన్నారు అధే విధంగ ా నేల 30 వ తేదిన ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరుగుతుందని తేలిపారు ధాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## జూన్ 9 న జరుగు సార్వత్రిక సమ్మె.గ్రామీణ బందు ను జయప్రదం చేయండి

- పూనెం ప్రభాకర్ సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యదర్శి



**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే 19**
గంగారం మండల కేంద్రములో మరియు పందెం గ్రామంలో ఈ రోజు జూన్ 9 న జరుగు సార్వత్రిక దేశ వ్యాప్త సమ్మె.బందును జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాల ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పున్నెం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జూన్ 9 2025 న జరిగే సార్వత్రిక సమ్మెలో రైతులు వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదల సమస్యలను చేర్చి గ్రామీణ బందును నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చ ఎస్ కె ఎమ్ అఖిల భారత కమిటీ నిర్ణయించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాలలో గ్రామాలలో విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ పిలుపునిచ్చింది అని అన్నారు.మే 15 నుండి 25 వరకు జీపు జాతాలు సైకిల్ మోటర్ ర్యాలీలు రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మే 25 తర్వాత గ్రామాలలో ప్రదర్శనకు నిర్వహిస్తామని తెలిపారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ ఈ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి అని ఈ లేబర్ కోడ్ లు కార్మికులు స్వాతంత్రం వచ్చిన ప్పటి నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను వమ్ము చేస్తూ కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించబడినవి. ఏ హద్దు అదుపు లేని ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని.గతంలో రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సూచించిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి -2 కు 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పున్నెం రవికుమార్ పి వై ఎల్ మండల అధ్యక్షులు జెజ్జరీ వీరాస్వామి బుచ్చిరాములు జొగ రామయ్య ఉమ్మడి మండలాల నాయకులు జే.భిక్షపతి గంగారం ఐక్య రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఘట్కేసర్ మండల నాలుగవ మహాసభ



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.19) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
భారత కమ్యూనిస్టు పార్టీ ఘట్కేసర్ మండల నాలుగో మహాసభ ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు కే యల్ మహేంద్ర నగర్ వికలాంగుల కాలనీ దగ్గర ఘట్కేసర్ మండల సిపిఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు,ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరు జయచంద్ర మరియు బహుజన పరిరక్షణ సమితి అధ్యక్షులు దాసరి యోబు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కామ్రేడ్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కోసం మీరు చేస్తున్న పోరాటాలు బాగున్నాయంటూ పార్టీ మరియు ప్రజా సంఘాలను బలోపేతం చేయాలన్నారు.పార్టీ నిర్మాణపరంగా బలోపేతం చేయాలని. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి ఆ సమస్యలపై ఉద్యమాలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఘట్కేసర్ మండల కార్యదర్శిగా లొట్టి ఈశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సహాయ కార్యదర్శిగా సయ్యద్ ఖదిర్ మరియు 16 మంది మండల కౌన్సిల్లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.కె అన్వర్ పాషా, కృష్ణయ్య, చౌదరి, యాదగిరి, సోమన్న, మురళి, యాదయ్య, విజయ కుమారి, లక్ష్మి, సత్యనారాయణ, సరిత, శ్యామ్, పద్మ,ధనుంజయులు, ప్రజలు, సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ ను ఘోరావ్ చేసిన బీజేపీ నేతలు...



**మల్కాజిగిరి , జనసముద్రం 19 మే**
మల్కాజిగిరి బీజేపీ నేతలు, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా సోమవారం సైనికపురి డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ ను ఘోరావ్ చేసారు. కార్యాలయంలో ఉన్న జిఎం సునీల్ ఇతర అధికారులను మల్కాజిగిరి నియోజకవర్గం లోని పలు కాలనీ వాసులతో కలిసి ముట్టడించారు.ఈ సందర్భంగా కాలనీలలో నీటి సరఫరా 40 నిమిషాలకు మించి రావట్లేదు, కనీసం గంట వదలాలి అని, వాటర్ ట్యాంకర్లు చాలా ఆలస్యంగా రాకుండా సమయానికి పంపాలని, అనేక చోట్ల పాడైపోయిన పవర్ బోర్లును మరమ్మతులు చేయించాలని, చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న నూతన భూగర్భ డ్రైనేజీలు పూర్తిచయాలని, డ్రైనేజ్ చెత్తను వేంటనే ఎత్తివేసే విధంగా చూడాలి అని, నీటి బిల్లులు ఇవ్వక సంవత్సరానికి ఒక్కసారి లక్షల్లో బెంగళూరు వేస్తున్నారని, అలాకాకుండా ప్రతినెల ప్రజలకు బిల్లు ఇవ్వాలని, నివాస ప్రాంతాలకి కమర్షియల్ తారీఫ్ వేయడం సవరించాలి అని, ఓసి ల పేరుతో నూతన కనెక్షన్స్ ఇవ్వడం లేదని,వాటిని సవరించి నూతన కనెక్షన్స్ ఇవ్వాలి అని పలు సమస్యలు వివరించి అధికారులను బిజెపి నాయకులు నిలదీశారు. రెండు వారల్లో సమస్యలను పరిష్కరిస్తానని జనరల్ మేనేజర్ సునీల్ హామీ ఇవ్వడంతో కార్యక్రమాన్ని విరమించారని కార్పొరేటర్ శ్రావణ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్, సునీతా చంద్రశేఖర్ యాదవ్ , మీనా ఉపేందర్ రెడ్డి, నాయకులు గోపు రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి ,కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, బక్క నాగరాజు, పిఎస్ శేఖర్ , డివిజన్ అధ్యక్షులు సోమా శ్రీనివాస్,ఆదిత్య. సాయిబాబా, ఓంప్రకాష్, వెంకట్ యాదవ్, నందు, మురళి, బాబాన్ సింగ్, సాయి సురేష్, శ్రీనివాస్. తూప్రాన్ లక్ష్మణ్ లతో పాటు అధిక సంఖ్యలో కాలనీ వాసులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే 5 డీఏలు , పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలి.

- కరీంనగర్ టీ అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి.



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 19**
ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న 5 డీఏలు , పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆడబిడ్డల పెళ్లిళు చేయలేక , ఇండ్లు కట్టుకోలేక సతమతమై ఆత్మ క్షోభకు గురియై కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు . వారికీ సంబంధించిన సప్లిమెంటరీ సాలరి , సరెండర్, మెడికల్, జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్, టీ జీ జీ ఎల్ ఐ , పార్ట్ ఫైనల్ బిల్స్ తదితర బిల్లులు పెండింగ్లో ఉండడంతో చాలామంది అసహనానికి గురవుతున్నారన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగుల పీఆర్సీ ఏరియర్స్, గ్రాట్యుటీ వివిధ రకాల చెల్లింపుల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని, అకాలమరణం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల మరణాంతర ఆర్థిక చెల్లింపుల కోసం వారి కుటుంబ సభ్యులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు రిటైర్మెంట్ అవుతున్న కొద్దీ వాళ్ళ పరిస్థితి దీనావస్థలో పోతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనావస్థతో పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూస్తూ ఇంటి లోన్, పర్సనల్ లోన్ ఇఎంఐ భారాలతో గుండె దడదడతో బిక్కు బిక్కుమని ఆవేదనతో ఎదురు చూస్తున్నారన్నారు.బిల్లులను సత్వరమే చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఫేవరేట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వాలు 1.87 తేడాతోనే తారుమారు అయ్యాయని ఇప్పటి పరిస్థితుల్ని చూస్తే అదోలా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.

# పి.హెచ్.డి పట్టా పొందిన బోల్లోజు కల్పనకీ అభినందనలు



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 19**
హనుమకొండ జిల్లాలో గోపాల్ పూర్ వాసి ఆయన బోల్లోజు కల్పన డాక్టరేట్ పట్టాను పొందారు.హనుమకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న బి. కల్పన కి కాకతీయ యూనివర్సిటీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం డాక్టరేట్ ను ప్రకటించింది. ఎంప్లాయ్ మోటివేషన్ ఇన్ బ్యాంకింగ్ ఇండస్ట్రీ - ఏ సెలెక్ట్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను కల్పన కి డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. రాజేందర్ తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ (రిటైర్డ్ ప్రిన్సిపల్ సీకేఎం కాలేజ్)ఎస్ ఉపేంద్ర శాస్త్రి పర్యవేక్షణలో కల్పన గారు తన పి హెచ్ డి పూర్తి చేశారు.

# అంతర్జాతీయ స్థాయిలో ఎయిడ్స్ తో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు ...

- అంతర్జాతీయ ఎయిడ్స్ జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ల ర్యాలీ...



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
అంతర్జాతీయ స్థాయిలో ఎయిడ్స్ తో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించాలనే కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెచ్ఐవి, ఎయిడ్స్, లెప్రసి, టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయి శోభ గారి ఆధ్వర్యంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ వారు జిల్లా ఆస్పత్రి యందు ప్రవక్తలు వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి డాక్టర్ వంశీకృష్ణ, ఉమ్మడి జిల్లా ఐసీటీసీ సూపర్వైజర్ సంపతాయ, మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారు మనోధర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యంతో జీవించాలని అన్నారు హెచ్ఐవి ని అందరం కలసి జిల్లాలో లేకుండా చేయాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యాలు, ఎల్ టి నరసింహ, స్కిడ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కే భాను కుమార్, టి పి టి సి చంద్రమౌళి కిడ్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో మెస్ బిల్లులను విడుదల చేయాలి :ఎస్ఎఫ్ఐ జాగటి రవితేజ.




**ఏటూరు నాగారం, జన సముద్రం న్యూస్, మే 19.**
పెండింగ్ లో ఉన్న ఆశ్రమ పాఠశాల మరియు ఎస్టి హాస్టల్లో బిల్స్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ టి,ఎల్ రవి మాట్లాడుతూ గత ఏడు నెలల నుంచి హాస్టల్లోనే బిల్స్ విడుదల కాక వార్డెన్లు అప్పులు చేస్తూ ఉన్నారని, అధికారులు రోజురోజుకు అప్పుల పాలవుతున్నారు. సమస్యలు పరిష్కారం కావటం లేదని అన్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్స్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలేశ్వర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి

● ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి కాకా సీతరామయ్య

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతూరు ఐటీడీఏ ఎదురుగా 5 వ ఈరోజు దీక్షలు కు(టీ.ఏ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని రిలే నిరాహార దీక్షలు ను మడకం. లక్ష్మణ్, ఆత్రం ఉదయ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆదివాసీ జేఏసీ కార్యదర్శి కాకా సీతరామయ్య మాట్లాడుతూ...2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసి ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని,ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(టి. ఏ. సి)



ఏర్పాటుచేయాలని,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని,జీవో నెంబర్ 3 చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని,వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేయాలని,ఆదివాసీ హక్కులు,చట్టాలను పగడ్బందీగా అమలుచేయాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం సిఎం చంద్రబాబు నాయుడు గారు ఆదివాసీలకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆదివాసీలకు వందశాతం ఉద్యోగాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబటి ఉన్నాము అని ప్రకటించడంపై ఆంధ్రప్రదేశ్ ఆదివాస జేఏసీ పోరాటం ఆగదు అన్నారు ప్రభుత్వం చట్టం చేసే వరకు ఈ దీక్షలు ఆపేది లేద్దన్నారు ఈ దీక్షల లో మడివి. శైలు, మడకం భవాని, మడకం రాధా, మడకం సంగీత, లక్ష్మిదేవి, మడకం గౌతమీ, మడివి, తరుణ్, మడకం, పవన్, మడకం, చందు, మడివి లలిత, మడివి గంగు, మడివి సుందర్ మడివి శైలజ మడివి సాయి, ముచ్చిక. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీరబల్లి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన జె.నరసింహా రెడ్డి

**జనసముద్రం రాయచోటి వీరబల్లి 19 మే**

వీరబల్లి ఎస్ఐ గా జె.నరసింహా రెడ్డి సోమవారం వీరబల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన అన్నమయ్య సైబర్ క్రైమ్ సెల్ నుంచి బదిలీ పై వీరబల్లి కి వచ్చారు. ఈయన గతంలో సుండుపల్లి, రాయచోటి ఎస్ఐ గా పని చేశారు. రాయచోటి లో పనిచేసేటప్పుడు లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో పెట్టిన ఘనత నరసింహారెడ్డి కె దక్కుతుంది ఈ సందర్భంగా ఎస్ఐ జె.నరసింహా రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం పనిచేస్తానని, అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

● దశాబ్దన్నర నిరీక్షణకు తెర..!



● వెల్దుర్తి చెంచులకు అగ్ర తాంబూలం..!

● ఎమ్మెల్యే జూలకంటి

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ , మే 19.**

బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో స్థానిక చెంచు కాలనీలోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే జూలకంటి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దన్నర నిరీక్షణకు తెర పడిందని చెప్పారు. 2018 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్థానిక చెంచుల దీనస్థితిని గమనించి.., ఇల్లు లేని నిరుపేదలను లబ్ధిదారులుగా గుర్తించి, నివేశ స్థలాలను మంజూరు చేస్తూ.. పట్టాలను తయారు చేసిందని, ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ ప్రక్రియ ఆగిందని ఆయన వివరించారు. అయితే 2019 గద్దెనెక్కిన వైసీపీ ప్రభుత్వంలో రాక్షసత్వం రాజ్యమేలి చెంచుల సంక్షేమాన్ని మరిచారని దుయ్యబట్టారు. ఐదేళ్లుగా తహశీల్దార్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పెట్టి.., అవి అందజేయకుండా నానా ఇబ్బందులకు గురి చేశారని ఆయన వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ పరంగా ఉన్న చిక్కులను అధికారులతో మాట్లాడి, స్థలాన్ని డివిజన్ చేసి.., నిర్దిష్టమైన కొలతలతో ఒక్కొక్క లబ్ధిదారుడికు మూడు సెంట్లు చొప్పున నివేశ స్థలాల కేటాయించి అందజేయడం జరిగిందన్నారు. ఒకే రోజు ఒక్క సంతకంతో 80 మందికి ఇళ్ల పట్టాలను అందజేయడం తో లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహశీల్దార్ బాషా, ఆర్ఐ మస్తాన్ వలి, వీఆర్వో శ్రీనివాసరావు, విలేజ్ సర్వేయర్ అయ్యప్ప, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారంపూడి వైస్ ఎంపిపి పీఠం టిడిపి కైవసం



● కారంపూడి మండల వైస్ ఎంపీపీ గా గాడిపర్తి రమాదేవి.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 19.**

కారంపూడి మండలం వైస్ ఎంపీపీ గా టిడిపి బలపరిచిన గాడిపర్తి రమాదేవి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కారంపూడి మండలం వేపకంపల్లి ఎంపీటీసీ వైస్ ఎంపీపీ2 గా కొనసాగుతూ మరణించడంతో వైస్ ఎంపీపీ ఎన్నిక అనివార్యం అయింది.. గత రెండు పర్యాయాలు వైసీపీ ఎంపీటీసీలు గైర్హాజరవడంతో వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. తిరిగి మరొకసారి ఎన్నిక కమిషన్ నేడు నోటిఫికేషన్ ఇవ్వడంతో నేడు 14 మంది ఎంపీటీసీలకు గాను ఆరుగురు హాజరు కాగా గాదెవారిపల్లి ఎంపీటీసీ కూనిరెడ్డి సైదారెడ్డి బలపరచగా ఒప్పిచర్ల చెందిన ఇద్దరు ఎంపీటీసీలు ఆమోదించగా మిగతా ఎంపీటీసీలు మద్దతుతో వైస్ ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల అబ్జర్వర్ సూరజ్ గనేరే, ఎన్నికల అధికారి ఎస్ లింగమూర్తి అధికారికంగా ప్రకటించారు.. అనంతరం ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రమాదేవిని ఘనంగా సన్మానించారు....

# కలెక్టర్ కార్యాలయం లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన మహిళ...

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ (గుంటూరు), మే 19.**

స్వర్ణాంధ్ర నగర్ కు చెందిన బుజ్జి అనే మహిళ తనకు అన్యాయం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎలుకల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.1998లో ప్రభుత్వం వారికి ఇచ్చిన ప్లాట్లు ను మౌలాలి అనే రౌడీ షీటర్ తమ స్థలాలను ఆక్రమించుకుని ఇబ్బందులు పేడుతున్నారని ఎన్నోసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మరియు నల్లపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగటం లేదని వాపోయారు. అనంతరం బాధితురాలిని అరండల్ పేట ఎస్సై రోజారాణి జి జి హెచ్ కి తరలించారు...



### బాధితురాలు జొన్నలగడ్డ జ్యోతి కామెంట్స్..

బాధితురాలు జొన్నలగడ్డ జ్యోతి మాట్లాడుతూ 1998లో వసంత రాయపురం ట్యాంకుల నిర్మాణానికి భూసేకరణ కింద తమ స్థలాలను ప్రభుత్వం తీసుకుందని.. దానిలో భాగంగా స్వర్ణాంధ్ర నగరంలో తమకు స్థలాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వం తమకు కేటాయించిన స్థలాలను అదే ప్రాంతానికి చెందిన మౌలాలి ( రౌడీ షీటర్) మరియు అతని భార్య కలిసి తమ స్థలాలను కబ్జా చేశారని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసారు.ఎన్నోసార్లు తమ గోడును ప్రభుత్వ అధికారులు ముందుకు తీసుకు వచ్చినా కనీసం తమకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన చెందారు.ఈ సమస్య విషయమై ప్రభుత్వ అధికారులు చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన న్యాయం జరిగనందుకే ఈరోజు బుజ్జి అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలియజేశారు.

# బీజేపీ కిసాన్ మోర్చా గ్రామ పంచాయతీ కమిటీ - రాయలసీమ ఇన్ చార్జ్ గా చింతా శరత్ కుమార్ రెడ్డి

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 19:-**

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా గ్రామపంచాయతీ కమిటీ రాయలసీమ ఇన్చార్జ్ గా చింతా శరత్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి కి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి కి చింతా శరత్ కుమార్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ పదవిలో ఉన్నప్పటి నుంచి రైతుల బాగోగులే నా ధ్యేయంగా తీసుకుని,గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి రైతుల సమస్యలను గుర్తించి,అవి వెంటనే ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి కిసాన్ సన్మాన్ నిధి సహా అనేక రైతు సంక్షేమ పథకాలను,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలను, గ్రామస్థాయిలో ప్రతి రైతుకు చేరవేయడానికి ఈ కమిటీల ద్వారా కృషి చేస్తాం.కమిటీలు రైతులకు



పథకాలపై అవగాహన కల్పించడమే కాక, రైతాంగాన్ని చిన్నచూపు చూసే అధికారులపై చర్యలు తీసుకునేలా ప్రాధాన్యం ఇస్తాయి.రైతుల హక్కులను పరిరక్షించడంలో ఈ కమిటీలు పోరాట బాట పడతాయి.ఈ పదవిలో నాకు బాధ్యతలు అప్పగించడం నాకు గౌరవంగా భావిస్తున్నాను.రైతులకు అండగా నిలబడే నా ప్రయాణంలో ప్రతి ఒక్కరి సహకారం అభ్యర్థిస్తున్నానన్నారు.

# ప్రధాన పైపుకు అక్రమ కనెక్షలు తొలగించని వ్యక్తుల పై పోలీసులకు పిర్యాదు



● డిప్యుటీ ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి

**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి**

వీరబల్లి మండలం మట్లి గ్రామం బోడిమలిరెడ్డి గారి పల్లి లొ సుమారు 30 కుటుంబాలు నివాసమున్నాయి 7 కుటుంబాలవారు స్కీమ్ పైపు ట్యాంకుకు పోయే పైపుకు రంధ్రాలు వేసి అక్రమ కనెక్షన్ తీసుకోని తోటలకు ఇతర అవసరాలకు వాడుకుంటున్నారని 7 కుటుంబాలపై పల్లెవాసులందరు అధికారులకు కంప్లైంట్ చేయడం జరిగింది కంప్లైంట్ పై విచారణ నిమిత్తం డిప్యూటీ ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ గ్రామానికి వెళ్లి విచారించి అక్రమ కనెక్షన్ దారులను రెండు రోజుల్లో కనెక్షన్ తొలగించండి అని హుకుం జారీ చేయడం జరిగింది అయినను వినలేదు కనుక 7 మంది పై పోలీస్ లకు పిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ డిప్యూటీ ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ పాల్గొన్నారు.

# స్వర్గీయ దివంగత సుగవాసి పాలకొండ్రాయుడు సేవలు మరువలేనివి





● సుగవాసి పాలకొండ్రాయుడు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 19:-**

స్వర్గీయ దివంగత సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటి నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం దివంగత స్వర్గీయ పాలకొండ్రాయుడు దశదినకర్మ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ.... స్వర్గీయ, దివంగత మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు రాయచోటి నియోజకవర్గంకి చేసిన సేవలు మరువలేని సుగవాసి పాలకొండ్రాయుడు గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించాలని ఆ భవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు నిస్వార్థపరుడు, కామ్రేడ్, పుచ్చలపల్లి సుందరయ్య

**జనసముద్రం న్యూస్, గాజువాక, విశాఖపట్నం, మే 19**



కమ్యూనిస్టు వైతాళికుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ 70వ వార్డు దశమి కొండ, సిపిఎం కాలనీ శాఖ ఆధర్వంలో నిర్వహించారు పల్లెల నర్సింగరావు, లోవరాజు అధ్యక్షాన ఏ. లోకేశ్వరరావు, గొల గాని అప్పారావు మాట్లాడుతూ,పుచ్చలపల్లి సుందరయ్య (1913 – 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. [1] ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు వై.మంగ సిహెచ్. దాలినాయుడు, ఏ.వెంకట్రావు, కె. కుసుమ, పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడు హాజరయ్యే కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాట్లు పరిశీలించిన నిచ్చల్ నాగిరెడ్డి.

**రామాపురం జనసముద్రం న్యూస్ మే 19**



రామాపురం : ఈనెల 27, 28, 29 న కడపలో జరిగే మహానాడుకు వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం గువ్వలచెరువు వద్ద జాతీయ రహదారి పక్కనే వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు పెద్ద ఎత్తున భోజన వసతిని ఏర్పాట్లను రవాణా ,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి సోమవారం స్థలాన్ని పరిశీలించారు. చిత్తూరు ,అన్నమయ్య జిల్లాలనుంచి వచ్చే కార్యకర్తలకు గువ్వల చెరువులో లక్ష మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు . కార్యకర్తలకు వాహనాల పార్కింగ్ భోజనాలు స్థలాలను పరిశీలించారు .పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదన్మోహన్ , విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 206 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం
- లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే,19:-** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు.శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పీజీ ఆర్ ఎస్ అమలలో భాగంగా పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 206 అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,అభిషేక్ కుమార్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,డి ఆర్ డి ఎ పి డి నరసయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే ఎందుకు మొక్కలు ఎన్ని అవసరము జాబితా ని సిద్ధం చేసి ఆయా హెచ్ ఓ డి లు జిల్లా అటవీ శాఖ అధికారికి పంపవలనని తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో అమల లో విద్య శాఖ, ఆరోగ్యశాఖ,ఐసిడిఎస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ పెండింగ్లో ఉన్నాయని. త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఎంపీడీవోలకు, ఈఓపిఆర్డిల్లుకు రేపటి రోజు జిల్లా కలెక్టరేట్లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు హాజరుకావాలని తెలిపారు.పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను,డిఆర్ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 206. 1. అమడగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానిపై శ్రీ ప్రగతి విద్యానికేతన్ అనే ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వహిస్తున్నారు.స్కూల్ కు సంబంధించిన అన్ని లైసెన్సులు రద్దుచేసి సదరు యజమానింపపై కఠిన చర్యలు తీసుకోవాలని. చీకిరేవులపల్లి పంచాయతీలోని ఏ రెడ్డి వారి పల్లి గ్రామంలో నివసించు సుధాకర్ వినతుల అందజేశారు. 2. రొల్ల మండలం, దొమ్మరహట్టి గ్రామానికి చెందిన జయమ్మ.నాకు కొంత భూమి ఉన్నది బోర్లకు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తులు సమర్పించాను, ఎస్పీడీసీఎల్ వారికి పైకం డిడి రూపంలో చెల్లించాను.ట్రాన్స్ ఫార్మర్లు,స్తంభాలు,ఇతర మెటీరియర్లు ఇప్పించి, ఆ బోర్ల నుండి వ్యవసాయం చేసుకోవడానికి సహాయం చేయవలసిందిగా వినతుల అందజేశారు. 3. తనకల్లు మండలం, మల్లు రెడ్డిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 861-1,విస్తీర్ణం 4.91 సాగు చేయుచున్నాను. నేను బెంగళూరుకి వలస పోయాను ఈ శ్రీరాములనే వ్యక్తి అతని పేరు మీద మాభూమి డిపట్ట చేయించుకుని ఉన్నాడు.సమగ్రంగా మా భూమిని సర్వే చేపించి నా పేరున డి పట్టా ఇవ్వవలసిందిగా కే బైరెడ్డి వినతులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు,పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్,సెరికల్చర్ జేడీ పద్మావతి,ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్,సిపిఓ విజయ్ కుమార్,ఎల్ డి ఎమ్ రమణ కుమార్,ఉద్యానవన శాఖ చంద్రశేఖర్,మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డీసీ హెచ్ వో తిపేంద్ర నాయక్,గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు,సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి,శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి,హౌసింగ్ పీడీ వెంకటనారాయణ,డీపీవో సమత,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి,బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి,గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్,సుధాకర్ రెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ,ఫిరోజ్ బేగం,జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ,ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య,హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ,క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో తడుస్తూ... ప్రజల సమస్యలు వింటూ... ముందుకు వెళుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 19:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఉదయం రాయచోటి పట్టణంలోని తమ కార్యాలయం నందు వర్షంలో తడుస్తూ ప్రజల సమస్యలు వింటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఉదయం విజయవాడకు వెళ్లాల్సి ఉంది కాగా మంత్రివర్యులు క్యాంపు కార్యాలయానికి చేరుకోగానే అర్జీదారులు తమ సమస్యల పరిష్కారార్థం పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. వర్షం వస్తున్నప్పటికీ మంత్రి ఏమాత్రం విసిగించుకోకుండా బాధితుల సమస్యలను ఓపికగా, సహనంతో వింటూ వారి సమస్యలను పరిష్కరించడం జరిగింది. దీంతో పలువురు ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 19:** తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ టెక్నాలజీలో మూడు సంవత్సరాల డిప్లమా కోర్సులో శిక్షణ కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలు తెలిపారు పదో తరగతి పాస్ అయిన అభ్యర్థులకు మార్కులు ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు ఇంటర్ ఎంపీసీ ఐటిఐ పూర్తి చేసిన వారికి రెండో సంవత్సరం కోర్సులో ప్రవేశం కల్పించనున్నారు శిక్షణ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ జోలి శాఖ వారిచే సర్టిఫికెట్లు తయారు చేస్తారు దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల్లోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. శిక్షణ సమయంలో 2500 రూపాయలుగా స్టైఫండ్ఇవ్వన్నారు శిక్షణ పూర్తి అయిన వారికి క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నారు పూర్తి వివరాలకు 986616 9908, 9010243054 నెంబర్లకు సంప్రదించాలన్నారు

## ప్రజా సమస్యలపై స్పందించని ఆర్టీసీ అధికారుల వైఖరిపై కలెక్టర్ కు ఫిర్యాదు

**జన సముద్రం న్యూస్, 19 మే,అనంతపురం.** ఆర్టీసీ అంటే నిత్యము ప్రజా సంబంధాలతో కొనసాగవలసిన సంస్థ , నేడు ప్రయాణికుల సమస్యలపై ఏమాత్రం స్పందించకుండా తమ అధికారుల చేత అవాస్తవ సమాచారాన్ని ఇప్పిస్తూ, అధికారుల జులుం చూపిస్తున్న అధికారులపై ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అనంతపురం ఆర్టీసీ బస్సు ప్రాంగణంలోని మూత్రశాలలో మూత్ర విసర్జనకు ఉచితమని రాసిన బోర్డు అది ప్రదర్శనకు మాత్రమే పరిమితం అయింది. మూత్ర విసర్జనకు వెళ్ళిన మహిళలతో బలవంతంగా 5,10 రూపాయలు వసూలు చేస్తున్నారు. అలా ఇవ్వని వారు ,డబ్బు లేక వచ్చినవారు విధి లేని పరిస్థితులలో బస్టాండ్ బయట బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నారు . బస్సులలో మహిళ గౌరవం కాపాడాలని నినాదాలు రాస్తూనే మరోవైపు వారి ఆత్మ గౌరవం పోతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం దుకాణాలు ఏర్పాటు చేశామని చెబుతున్నారు మరోవైపు ఎమ్మార్పీ రేట్ల కంటే అధికంగా వ్యాపారస్తులు ప్రయాణికులను దోచుకుంటున్నా ,నిమ్మకు నీరు ఎత్తినట్లు అధికారులు చూస్తున్నారు .ఇది అన్యాయం అని తెలిపిన తగు చర్యలు తీసుకోవడం లేదు. మరోవైపు ప్రయాణికులను బస్టాండ్ కు తీసుకు వస్తున్న కుటుంబ సభ్యుల వాహనాలకు తగిన పార్కింగ్ ప్లేస్ చూపకుండా అపరాధ రుసుం పేరుతో, నో పార్కింగ్ అంటూ అత్యధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయం అని ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదు , ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాల నాయకులను చర్చలకు పిలిచి అధికారులందరూ ఒకటిగా చేరి, బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆర్టీసీ అధికారుల జులుమును ప్రజలు అందరూ ఖండించాలని, ప్రయాణికుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా నాయకులు కే సుబ్బరాయుడు ఎం సాంబశివుడు టీవీ రెడ్డి బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై సీనియర్స్ దాష్టీకం

- జూనియర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి : దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా కార్యదర్శి వి.మధుసూదన్ రావు డిమాండ్



**జనసముద్రంన్యూస్, మే 19** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై అదే కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న జూనియర్ యశ్వంత్ నాయుడు జేమ్స్ ని కులం పేరుతో తరచూ దూషిస్తూ ఉంటే తగదని వారించినందుకు కక్ష పెంచుకున్న జూనియర్ మరో ఇద్దరు జూనియర్స్, రౌడీషీటర్స్ తో కలిసి జేమ్స్ ని కారులో కిడ్నాప్ చేసి కత్తులతో తలపై కోసి హాకీస్టిక్లు, ఇనుపరాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. అంతేకాకుండా కాళు ,,చేతులు వెనక్కి కట్టి ఒకటిన్నర రోజుల పాటు చిత్రహింసలు పెట్టారు. ఆ సమయంలో అరవకుండా అండర్వేర్ (డ్రాయర్) నోట్లో కుక్కారు. అంతేకాకుండా మూత్రం నోట్లో పోసి త్రాగించారు. ఇది చాలా అటవిక చర్య. చదువుకొని విజ్ఞానం నేర్చుకోవాల్సిన విద్యార్థులు ఇలా పనికిమాలిన అడవి జాతి మనుషుల్లాగా ప్రవర్తించడం చాలా బాధాకరమైన విషయం. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నామని పలనాడు దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు వి. మధుసూదన్ రావు అన్నారు. పోలీసు వారు కూడా కొంతమంది పేర్లు తొలగించి, వారిపై కేసులు పెట్టలేమని చిన్న నామాత్రపు కేసులు పెట్టి, ఫిర్యాదు పై సంతకం పెట్టించుకున్నారన్నారు. దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన వారందరిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షలు అమలు చేయాలని, బాధితునికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని, ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని, మరలాఇలాంటి దుశ్చర్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని దళిత బహుజన ఫ్రంట్ పలనాడు జిల్లా కార్యదర్శి వడ్డే మధుసూదన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటి వద్దకు రేషన్ బియ్యం ఆగిపోయింది అంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్

- రేపు క్యాబినెట్ మీటింగ్ లో పూర్తిగా క్లారిటీ



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 18.** రేషన్ షాపులలో డీలర్ల ద్వారా బియ్యం తీసుకోవాలి..' అనే వార్త సోషల్?మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతోంది. దీనిపై ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు. కానీ.. రేపు జరిగే క్యాబినెట్?సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు భావిస్తున్నారు. ఎండీయూ వాహనాల ద్వారా ఇంటికి రేషన్?అందించే విషయంపై ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకోవచ్చని కొద్దిరోజులుగా అంతా భావిస్తున్నారు. రెండు రోజుల కిందట మంత్రి నాదెండ్ల మనోహర్?దీనిపై స్పందించారు. రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఆ నిర్ణయం ఏమిటి..? వాహనాలను కొనసాగిస్తారా..? లేక రేషన్?షాపుల్లో సరుకులు ఇస్తారా అనేది తేలాల్సి ఉంది.దకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో పలు మార్పులను తీసుకువచ్చింది. అయితే ఎండీయూ వాహనాల ద్వారా రేషన్?సరఫరాను మాత్రం యథాస్థితిగా కొనసాగించింది. కొద్దిరోజుల కిందట రేషన్?డీలర్లు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లతో మంత్రి చర్చలు జరిపి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వాహనాల ద్వారా రేషన్?పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అక్రమాలు కూడా చోటు చేసుకుంటున్నాయని, కాబట్టి రేషన్?సరఫరా తిరిగి తమకే అప్పగించాలని డీలర్లు కోరారు. వాహనాలు ఆపితే తాము నష్టపోతామని ఆపరేటర్లు తెలిపారు. అయితే ఎండీయూ వాహనాల వల్ల ప్రజలకు మేలు జరగకపోగా, ప్రభుత్వానికి అదనపు భారం అవుతోందనేది కూటమి పెద్దల అభిప్రాయం. ఈ క్రమంలో వాహనాల వ్యవస్థను రద్దు చేసేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి




- జిల్లా ఎస్పీ వి రత్న
- జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 70 పిటీషన్లు

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, మే 19:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులు విచారించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ఆస్తి తగాదాలు,భార్యాభర్తల గొడవలు,ఉద్యోగాల పేరుతో మోసాలు ఆన్లైన్ మోసాలు, తదితర సమస్యలపై 70 అర్జీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి,సిఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి 15 కుటుంబాలు..!




**జనసముధ్రంన్యూస్, మే19, కారంపూడి** పల్నాడు జిల్లా కారంపూడి మండల పరిధిలోని మిరియాల గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు వైసిపిని వీడి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో సోమవారం చేరారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో టిడిపిలో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పి, ఈ సందర్భంగా సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము హెూమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మే.19) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధి అవుశాపూర్ లో కావాడి వామన్ రెడ్డి దంపతులు అంబియన్సి విల్లాలోనూతననిర్మించినగృహంలోశ్రీసత్యనారాయ ణ స్వామి వ్రతము హెూమం కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ వామన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.





ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నల కొండల్ రెడ్డి,ఎఫ్ ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ డొంకేని బిక్షపతి గౌడ్,మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య,మాజీ వార్డు సభ్యులు బోడిగ శ్రీనివాస్ గౌడ్,కుశలవ రెడ్డి,కొలిచెలిమే వీరేష్,మల్లేష్ యాదవ్,కోరిమిల్ల కృష్ణారెడ్డి,ఆముదాల పాండు గౌడ్,వామన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- భూభారతి సమస్యలు పరిష్కరించాలి
- ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 19

- జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్పమేలాసత్పతి అధికారులను ఆదేశించారు.

- సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.



- జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు.

అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రజావాణికి 319 దరఖాస్తులు**

- ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ఆడిటోరియంలోప్రజావాణినిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్,డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

జనసముద్రం న్యూస్ మే 20 హుజూర్నగర్
నియోజకవర్గం ఆర్సీ అలవాల రవికుమార్
19-05-2025,హుజూర్ నగర్.

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కి ఘననివాళి. తన జీవితాన్నీ చరిత్రగా చెప్పుకునే విధంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. సోమవారం శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అవిశ్రాంత పోరాటయోధుడు స్వాతంత్ర్య సమరాంగణంలో అతడొక సోషలిస్టు భావధార చారిత్రక తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వమిచ్చిన మహా నాయకుడు భారత కమ్యూనిస్టు ఉద్యమంలో







కాలాన్ని వెంటబెట్టుకు నడిచిన వారిని, జీవితం అణచివేతకు గురవుతున్నప్పుడు హక్కులు నిరాకరించబడుతున్నప్పుడు ధిక్కారమే మార్గమని చూపినవాడు లొంగిపోతే జీవితం లేదని చాటినవాడు ఈ దేశంలో మార్క్సిజమనే నిజాన్ని పొత్తిళ్లకెత్తుకుని మరోవైపు అస్థిత్వవాదాలు,మత రాజకీయాలు,మూకసంస్కృతి,మనువాద భావజా లంలోమనిషితనను తాను కోల్పోయి మరబొమ్మగా మారుతున్నానరాజకీయాలుకార్పొరేట్లకట్టుబానిస లుగా దిగజారిపోయాయిన ఈ నేపథ్యంలో సుందరయ్యజీవితంమనకుకర్తవ్యాన్నిగుర్తుచేస్తుంద ని ఆయన ఆలోచన,ఆచరణ మనకో అద్భుతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని వారి ఆశయ సాధనకై కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాట కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య ప్రధాన కార్యదర్శి కొమర రాజు కోశాధికారి కంచుపాటి రాంబాబు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ఉపతల నరేష్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా దారా శ్యామ్ ఉపతల్ల రామకృష్ణ కస్తాల శాంతయ్య నందిపాటిసైదులురామాంజనేయులు వెంకటేశ్వర్లు శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

జనసముద్రం న్యూస్ జైపూర్ మే 19:

అంతర్జాతీయహైపర్టెన్షన్ డే ను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ నందు, సోమవారం రోజున బిపి బిఎంఐ వంటి వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం(ఈ అండ్ ఎం) శ్రీ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా బిపి చెక్ అప్ చేయించుకోవలన్నారు. సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉన్నట్లయితే ఆ వ్యక్తులు ఉప్పు తగ్గించడం, నడక, వ్యాయామం చేయడం, జంక్ ఫుడ్ తగ్గించడం వల్ల నియంత్రించవచ్చన్నారు.

జిఎం(ఈఅండ్ఎం)శ్రీకె.శ్రీనివాసులు మాట్లాడుతూ మన శరీరంలో వచ్చే మార్పులని ఎప్పటికప్పుడు గమనించుకోవలన్నారు. ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే డాక్టర్ సంప్రదించి మొదటి దశలోనే







గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు. ఈ రోజుల్లో వైద్య రంగంలో ఏంతో సాంకేతికత అందుబాటులో ఉందన్నారు.క్రమంతప్పకుండాయోగా,వ్యాయామం చేయాలన్నారు.

ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ మన సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం కోసం చేపడు తున్న ఇటువంటి కార్యక్రమంలో అందరూ పాల్గోనాలన్నారు. ప్రతిరోజు మన ఆరోగ్యం కోసం కనీసం అరగంట వ్యాయామం చేయాలన్నారు. బిపి పేషంట్లు ధూమపానాన్ని, మద్యపానాన్ని మానివేస్తే బిపి కంట్రోల్ లో ఉంటున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఫైనాన్సు) మురలీధర్ ఏజీఎం(ఈఅండ్ఎం)శ్రీమదన్మోహన్ , డిజీఎం (సోలార్)ఎస్.శ్రీనివాస్,డీజీఎం(సివిల్)అజాజుల్లా ఖాన్,డిజీఏంపర్సనల్ అజ్మీరాతుకారాం,800 మెగావాటుకోఆర్డినేటింగ్ఆఫీసర్ శ్రీ ఎం.వి. వేణు గోపాలరావుఅధికారులు,ఉద్యోగులుపాల్గొన్నారు.



## బాధిత కుటుంబాల పరామర్శ

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
మే 19 మెదక్ జిల్లా

చిన్నశంకరంపేట మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన జనం సాక్షి రిపోర్టర్ గిరుకాల యాదగిరి తల్లి దుర్గమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన బండారు సిద్ధిరాములు , బండారు సురేష్,అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల ఆసుపత్రి నుండి ఇంటికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లూరి రాజు, మాజీ సర్పంచ్ మీనా రవీందర్, మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు నిత్యావసర సరుకులు అందించిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 20

ఎల్లమ్మబడ్డ 124 డివిజన్ పరిధిలో హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము మరియు నిత్యావసర సరుకులు సోమవారం నాడు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తూ నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం మరియు కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి




ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికిసహాయసహకారాలుఅందిస్తూసేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా,వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (మే.19)జనసముద్రం న్యూస్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్కురూ. 44,000,యండి.ముజీబ్కురూ. 38,500,రైక శేఖర్ గౌడ్ కు రూ. 60,000 ల చెక్కులు అందజేశారు.

అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలనుకలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద,మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు,సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు,సంక్షేమ సంఘాల నాయకులు,మహిళసంఘాలు,ప్రజాప్రతినిధులు,పార్టీనాయ కులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ వాకర్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, జనసముద్రం న్యూస్, మే 19.



నేతాజీ వాకర్స్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా సామ శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి రామ్మూర్తి, కోశాధికారిగా వడ్డానం రమేష్ ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా ఎన్ విజయభాస్కర్ రెడ్డి, పుచ్చకాయలశంకర్,తాళ్లపల్లియాదగిరి , కటకం సతీష్ నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ కమిటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సుభాష్ చంద్రబోస్ క్రీడ మైదానం అభివృద్ధి ముఖ్య ధ్యేయంగా ఈ కమిటీని ఎన్నుకున్నామని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని మణుగూరు ఏరియా స్టోర్ గ్రౌండ్ కి సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానం అని నామకరణం చేసి గ్రౌండ్ అభివృద్ధి చేసి రాబోయే తరాలకు అన్ని వసతులతో కూడిన క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని మణుగూరు, పినపాక,అశ్వాపురం మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, రామ్ రెడ్డి, శంకర్, శేషగిరిరావు, తిరుపతిరావు, శంకర్ రెడ్డి, సంతోష్, రవీందర్ నాయక్, కనుకు రమేష్, కంపాటి రాజేంద్రప్రసాద్, కరిమెళ్ళ శ్రీనివాసరావు, రమేష్, రవి, వినీల్, భద్ర నాయక్, బిఎస్ఎన్ఎల్ రెడ్డి పాల్గొన్నారు.

## శాస్త్ర పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పండ్లు పంపిణీ




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 19

హుజురాబాద్ మునిసిపాలిటీ వారు నిర్వహించే ఫ్రీ సమ్మర్ క్యాంపులో భాగంగా సోమవారం రోజు హుజురాబాద్ హైస్కూల్ మైదానంలో క్రీడాకారులకు శాస్త్ర పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, కోడిగుడ్డు లు అందజేశారు..

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, రాష్ట్రవ్యాప్తంగా జరిగే పోటీలలో పాల్గొని హుజురాబాద్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహనికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 19

కూకట్పల్లి పీపుల్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహనికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి తో ఉన్న అనుబంధాన్ని మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకుంటూ.. పీపుల్స్ హాస్పిటల్ ద్వారా కూకట్పల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతో సేవ చేశారని అలాగే తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ సిటీ అధ్యక్షులుగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు... కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు...




## పి.హెచ్.డి పట్టా పొందిన బోల్లోజు కల్పన కీ అభినందనలు

- హనుమకొండ జిల్లాలో గోపాల్ పూర్
- వాసి బోల్లోజు కల్పన డాక్టరేట్ పట్టా పొందారు.

జనసముద్రం న్యూస్ హన్మకొండ మే19:

హనుమకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న బి.కల్పన కి కాకతీయ యూనివర్సిటీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం డాక్టరేట్ ను ప్రకటించింది. ఎంప్లాయ్ మోటివేషన్ ఇన్ బ్యాంకింగ్ ఇండస్ట్రీ - ఏ సెలెక్ట్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను కల్పన కి డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. రాజేందర్ తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ (రిటైర్డ్ ప్రిన్సిపల్ సీకేఎం




కాలేజ్)ఎస్ ఉపేంద్ర శాస్త్రి పర్యవేక్షణలో కల్పన తన పి హెచ్ డి పూర్తి చేశారు.

## ఆరోగ్య కేంద్రంలో సి వై టీ బి పరీక్షల నిర్వహణ

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(మే.19)జనసముద్రం న్యూస్**

భూదాన్ పోచంపల్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున సి వై టీ బీ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా త్వరిత గతిన టి బి వ్యాధి నిర్ధారణ అవుతుందని,
వెంటనే చికిత్స ప్రారంభించి,ఎక్కువ మందికి సోక కుండా నివారించ వచ్చునని జిల్లా టీ బి లెప్రసీ కార్యక్రమాదికారి డాక్టర్ సాయి శోభ అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి యశోద, మండలవైద్యాధికారిని శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు పునరుత్థాన మహోత్సవ జాతర





**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 19, (జనసముద్రంన్యూస్) :**
మెదక్ జిల్లా చిలప్ చెడు మండలంలోని చిట్కుల్ గ్రామంలో ఏసుక్రీస్తు పునరుత్థాన మహెూత్సవ జాతర జరుపబడినది ఈ సందర్భంగా కె రుబెన్ మార్క్ బిషప్ తండ్రి సందేశం ఇస్తూ ప్రభువైన ఏసుక్రీస్తు సర్వ మానవళి పాపముల నిమిత్తం శ్రమ పొంది సిలువపై చనిపోయి మూడవ దినమున సజీవుడై తిరిగి లేచి మనకు రక్షణ అనుగ్రహించెను. గనుక ఆయన చేసిన మేలు అన్నిటిని తలంచుకొని ఆయనకు కృతజ్ఞతాస్తులు చెల్లించవలెను అని బిషప్ తండ్రి ఏసు ప్రభువు గురించి సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ఎం డి సి సి చైర్మన్ రేవ. జార్జ్ఎబినేజర్ రాజ్ . ఎండి సిసి వైస్ చైర్మన్ రవి. ఎస్. దేవారం అయ్యగారు గోరేకల్. ప్రెస్ బి టర్ ఇంచార్జ్ రవి. కే. ప్రభుదాస్ అయ్యగారు. డాకుర్ ప్రెస్ బి టర్ ఇంచార్జ్. రేవ బాల్రాజ్ అయ్యగారు రాజు అయ్యగారు. చిట్కుల్ ఇంచార్జ్. రేవ టి సామ్యూల్ అయ్యగారు. రేవ.బి జేమ్స్ అయ్యగారు.రెవ. సంతోష్ . చిట్కుల్ ఫాస్ట్ రేట్లో అన్ని గ్రామాల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
సేవకురాలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో భూభారతి బహిరంగ సభ, ఏర్పాట్లను పరిశీలించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జనసముద్రం న్యూస్, భీమారం మే 19:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 లో భాగంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభాస్థలిని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ
భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నట్టు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు,ఈకార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో గూడూరు



శ్రీనివాసరావు, భీమారం తహసిల్దార్ ఏం సదానందం, ఆర్ ఐ స్రవంతి పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు





**జనసముద్రం న్యూస్, భీమారం మే 19:**
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం సోమవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు, సమావేశానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ఆయిల్ & ఫెర్టిలైజర్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పిసిసి సెక్రెటరీ రాంభూపాల్ హాజరయ్యారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, సంస్థ గత ఎన్నికలు పార్టీ నిర్వహిస్తుందని వారు పార్టీకి అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని నియమించడం జరుగుతుందని తెలిపారు,
రాష్ట్ర ఆయిల్ & ఫెర్టిలైజర్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అతిపెద్ద సంపదని అన్నారు,
పిసిసి సెక్రెటరీ రాంభూపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ నాయకులను, కార్యకర్తలను గుర్తిస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాలుగు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## వైభవోపేతంగా నవగ్రహ ప్రతిష్ట

**జనసముద్రం న్యూస్**
**కోహెడ మే 19:( కోహెడ ప్రసాదరావు )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో సోమవారం నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవోపేతముగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహాలను ప్రతిష్టించడంలో భాగంగా తొలుతగా గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ ఆరాధన నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ మాలా దీక్ష ధారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ వైదిక నిర్వహణలో బ్రహ్మశ్రీ చౌడుభట్ల రఘు రామ శర్మ, డాక్టర్ రామక మోహన్ శర్మలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.
నవగ్రహ రాతి విగ్రహాలను శుద్ధి మంత్రములతో వేదోకముగా జలాధివాసము, దాన్యాధివాసము, పుష్పాది ఫలాదివాసము కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా తొలత పంచామృతములతో అభిషేకించి విగ్రహాలను నీటిలో పెట్టి శుద్ధి పరిచారు. అనంతరం హెూమం కార్యక్రమం నిర్వహించే సుముహూర్తములో



నవగ్రహ విగ్రహాలను యంత్ర ప్రతిష్ట తదనంతరం విగ్రహ ప్రతిష్ట గావించారు. అనంత రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాల దీక్ష దారుల భజనలు కీర్తన లతో ఆలయం మారు మ్రోగింది. గ్రామంలోని ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చెరువును రియల్ మాఫియా నుంచి రక్షించాలి

**-మత్స్య కారులకు, రైతులకు తీరని అన్యాయం.**
**-కాలువలను పూడ్చి వేస్తున్నారు.**
**-మట్టిని చెరువులోనే ఉంచుతున్నారు.**
**-కబ్జా చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని మత్స్యకారులు,చెరువు పరిరక్షణ సమితి ప్రెస్ మీట్**

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్ : మే 19:**
మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి కాపాడాలని, ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల హద్దులను గుర్తించాలని సోమవారం స్థానిక ఐబీలో మత్స్యకారులు, చెరువు పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మత్స్యసహకార సంఘం నాయకులు శాకపురం పోశయ్య, మేడి రాజేష్, మేడి నారాయణ చెరువు పరిరక్షణ సమితి కన్వీనర్ సప్ప రవితో పాటు పలువురు నాయకులు మాట్లాడారు.గత పదేళ్లుగా ఇటిక్యాల చెరువు అన్యాక్రాంతం అవుతుందని సంబంధితశాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరితే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మత్స్యకారులు, రైతులు వైపు నిలవడం లేదని గతంలో ఏ కలెక్టర్ కు దగ్గరికి వెళ్లి సమస్యను ప్రస్తావిస్తే వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేసేవారని కానీ ఈ కలెక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. స్వయంగా కలెక్టర్ మమ్మల్నే మీరు మత్స్యకారులా? రైతులా? అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారని, ప్రెస్ వాళ్ళను ఫోటో లు, వీడియో లు తీయవద్దు, మీరు జర్నలిస్ట్ లేనా అంటూ ప్రశ్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ కు వినతిపత్రం ఇచ్చే క్రమంలో ఎమ్మెల్యే కంటే ముందే కలెక్టర్ సర్ది చెప్పడం, మట్టిని తడి



ఆరిపోయాక తరలిస్తారు అంటూ పక్క దోవ పట్టించారన్నారు. ఇన్నిరోజులు మట్టి కుప్పలు చెరువులో ఉంచి మేం ఇప్పుడు ప్రెస్ మీట్ పెడితే తొలగించేలా చర్యలు తీసుకోవడం ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కాదా? అని మండిపడ్డారు. స్వయంగా కలెక్టర్ మట్టిని తడిఆరిపోయాక తరలిస్తారు అని చెప్పారు కానీ నేటికీ తరలింపు ప్రక్రియ పూర్తి కాలేదన్నారు.ఇప్పటికి మట్టి తరలింపు విషయంలో కలెక్టర్ ఆదేశాలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుకల తయారీకి అని అనుమతులు తీసుకుని మట్టిని అక్కడే ఉంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూముల్లో చదును చేసుకోవడానికేనా మట్టి తవ్వకాలు అంటూ ప్రశ్నించారు. వర్షాకాలంలో ఉండే ఎఫ్ టీ ఎల్ ( ఫుల్ ట్యాంక్ లెవెల్ ), బఫర్ జోన్ ల హద్దులు గుర్తిస్తే తమకు న్యాయం జరుగుతుందని లేకపోతే రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చెరువును తవ్వి మట్టిని అక్కడే పోస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా గంపల పల్లి చెరువు నుంచి గొలుసు కట్టు విధానం ద్వారా నీరు వచ్చే కాలువను మట్టితో నింపుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టిన తర్వాత కాలువ దగ్గర పోసిన మట్టిని తొలగించడం, ఇన్ని రోజులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులకే పక్షపాత ధోరణిని స్పష్టంగా చూపుతుందన్నారు.అనుమతులకు మించి ఎక్కువ లోతులో మట్టి తవ్వకాలు చేపట్టినట్టు, ఎక్కువ మొత్తంలో మట్టిని తరలించినట్లు మత్స్యకారులు ఆరోపించారు.గతంలో కేవలం రాత్రి మాత్రమే తవ్వకాలు జరిపేవారని ఇప్పుడు పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు జరిగితే అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు? మత్స్య కారులకు, రైతులకు చెరువు పరిరక్షణ విషయంలో న్యాయం జరుగకపోతే హైడ్రా తో పాటు, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. గతంలో ఎఫ్ టీ ఎల్ సర్వే చేసినప్పుడు టాకీసు దగ్గర వరకు వచ్చిన హద్దులు నేడు టాకీస్ కు వందల మీటర్ల దూరంలో ఉంటాయని ఇరిగేషన్ ఏ ఈ ప్రణీత్ చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. నిజమైన ఎఫ్టీ ఎల్, బఫర్ జోన్ లను గుర్తించకపోతే న్యాయస్థానం మెట్లు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

**కలెక్టర్, ఎమ్మెల్యే పట్టించుకోవాలి.**
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దుల విషయంలో పట్టించుకుని పారదర్శకంగా పనులు జరిగేలా చూడాలని మత్స్యకారులు, రైతులు విజ్ఞప్తి చేశారు.ఎన్నోఏండ్లనుంచి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వీడటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎమ్మెల్యే మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మత్స్య సహకార సంఘం నాయకులు రాజేష్, పోశయ్య, భీమయ్య,నారాయణ అంజన్న, చెరువు పరిరక్షణ సమితి కన్వీనర్ సప్ప రవి, మత్స్య కారులు గంగారాం, సత్తయ్య, నర్సయ్య, శ్రీకాంత్, వెంకటేష్, సత్యనారాయణ, నర్సయ్య, శంకర్, శ్రీనివాస్, స్వామి, కిరణ్, ఇందయ్య, నరేష్, చంద్రశేఖర్, రాజయ్య తో పాటు సుమారు 100 మంది మత్స్యకారులు, రైతులు పాల్గొన్నారు.

## దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

**- వైభవంగా స్వామి పాద పూజ**
**- రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి**

**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 19,**
**(జనసముద్రం న్యూస్ ):-**
దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు సిరిమామిడి పాండు రంగాచారి పద్మ దంపతులు భక్తి భావంతో శివాలయంలో గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ,హర్ష వర్ధన్ శర్మ వేదమంత్రముల మధ్య .శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్దేషించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద



పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారు. సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో దేవికి "ధ్యానంల గురోమృతి పూజిమ్ల గురో పద మంత్ర మాలగురోర్వ్యాముక్తింలగురో కృపా" అని వెల్లడిస్తుంది. ఆరాధన యొక్క ప్రారంభ మూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు మరియు మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ



స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద వదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్, రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్, ర్యాగల్ల వీరయ్య,గంగసానిరాజిరెడ్డి,అశోక్,బొజ్జవెంకటరమణ, దశరథ,రాములుఅశోక్,అశోక్,రితిన్, తమ్మలి అనంతరాజ్,విఠల్ సంతోష్,నవీన్, బొజ్జ వీరేశం, నర్సిములు,సంతోష్,రామానుజం,మల్లయ్య,రామాగౌడ్,కొండల్‌రావ్, పోచయ్య, నారాయణ, సిద్దిరాములు, బూదయ్య తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి విచారణ జరపాలి

**- అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి మోడీ మోకరిల్లడాన్ని నిరసిద్దాం.**
**- ఆపరేషన్ సింధూర్' లో దాగివున్న అసలు నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలి.**

**జనసంముద్రం న్యూస్ మే 19**
పహల్గామ్ లో ప్రధానంగా పర్యాటకులను మతం ఆధారంగా దారుణంగా చంపడం కాశ్మీరీలతో సహా సమాజమంతా విస్తృతంగా ఖండించిందని, లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే, భద్రతా లోపాలతో సహా సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. పహల్గామ్ హత్యలపై సమగ్రమైన ఉన్నత స్థాయి దర్యాప్తును చేపట్టి, నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలనే ఆయన డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కొత్తపేటలో ఈరోజు జరిగిన మండల స్థాయి సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఈ దాడికి పాల్పడింది పాకిస్తానేనని మోదీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం మే 7వ తేదీ అర్ధరాత్రి తర్వాత పాకిస్తాన్ పాలిత కాశ్మీర్, పంజాబ్ (పాకిస్తాన్)లోని అనేక కేంద్రాలపై క్షిపణి దాడులను ప్రారంభించిందని,దీని తరువాత భారతదేశం, పాకిస్తాన్ రెండూ తీవ్రమైన సరిహద్దు దాడులను ప్రారంభించాయని, ఈ దాడులు భారతదేశం,





పాకిస్తాన్ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేని పూర్తి స్థాయి యుద్ధంగా మారే ప్రమాదంగా మారిందని అన్నారు. రెండు దేశాల సరిహద్దు రాష్ట్రాలలో వినాశకర బెదిరింపులకు ఉభయ దేశాలూ పాల్పడ్డాయని అన్నారు.
మే 10న సాయంత్రం 5 గంటల నుండి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని,అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత కాల్పుల విరమణచేశాడని, ఈప్రకటన మోడీ ప్రభుత్వ లొంగుబాటును బహిర్గత పరిచిందని అన్నారు. మోడీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి విధేయులుగా ఉండే ఆరెస్సెస్ గత సంప్రదాయాన్ని ఇప్పటికీ ప్రభుత్వం పాటిస్తోందని నిరూపణయిందని అన్నారు.
ఈ దాడుల ప్రారంభం, జరిగినతీరు, కాల్పుల విరమణ ఒప్పందం, వీటిలో సామ్రాజ్యవాద శక్తుల పాత్రతోసహాదేశ అన్నింటినీ బహిర్గత పరచాలన్నారు. విదేశీ శక్తులు ముఖ్యంగా అమెరికా పాత్రతో సహా అన్నింటినీ బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు.
పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి, ఉన్నత స్థాయి విచారణ జరపాలనీ "ఆపరేషన్ సింధూర్" కు సంబంధించిన అన్ని వాస్తవాలనూ బహిర్గతం చేయాలని ఐలయ్య డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో పార్టీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా నాయకులు యాకన్నలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఊకె పద్మ, చింతా వెంకన్న, తోకల వెంకన్న, తుడుం వీరభద్రం, నేతకాని రాకేశ్ రామగిరి బిక్షం, బానోత్ నర్సింహా, మేకపోతుల నాగేశ్వరరావు,
రామచంద్రుల మురళీ,ఏపూరి వీరభద్రం,బొల్లం సోమక్క, కుంజ నర్సక్క, యాతం భారతమ్మ,చల్లా క్రిష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# తబితా ఆశ్రమ అమ్మాయి ఘనంగా పెళ్లి కూతురు చేసిన స్వచ్ఛందా సంస్థల నిర్వహకులు

## ఆశ్రమంలో మద్దెల దినేష్ జన్మదిన వేడుకలు





**జనసముద్రంన్యూస్ :మే19**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

రామగుండంతబితాఆశ్రమఅమ్మాయికీ ఆడంబరంగా పెళ్లి సంబరాలు సోమవారం రోజున స్వచ్ఛంద సంస్థలఆధ్వర్యంలోపెళ్లి కుమార్తె ను చేసే కార్యక్రమ వేడుకలో తబితా ఆశ్రమం లో మానస పెళ్లి 21 కలెక్టర్ గారి సమక్షంలో జరుగుతుండగా ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ శ్రీసీతారామసేవా సమితిల నేతృత్వంలో మానసను ఘనంగాపెళ్లి కూతురు నీ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్జి వన్ జిఎంలలిత్‌కుమార్ సతీమణి అనిత లలిత్ కుమార్ హాజరై ఆశ్రమానికి మా సహాయ సహకారాలు ఉంటుందని పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు.

తబిత ఆశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయి అన్నారు.


అనంతరం పిల్లల మధ్య ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అద్యక్షులు మద్దెల దినేష్ పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి సేవ సమితి అధ్యక్షరాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ చేతులు మీదుగా శ్రీ సీతారామ సేవా సమితి, జయహెూ మహిళా అధ్యర్యంలో కెక్ కటింగ్ అలాగే శాలువా తో చిరు సత్కారం చేయడం జరిగిందన్నారు.

అనంతరం మద్దెల దినేష్ ఆధ్వర్యంలో పిల్లలకు మరియు ఆశ్రమానికి విచ్చేసిన అధికారులకు అతిధులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, కంది సుజాత, జక్కెన శ్రీ లత, బిల్లా శ్రీదేవి, కొండు రమాదేవి, బట్టల గీత, మద్దెల రామస్వామి పద్మ, వై. లేనీన్, దసారపు రాజేంద్ర ప్రసాద్, బాదే వెంకటేష్, మల్లికార్జున్, తబితా ఆశ్రమం నిర్వాహకులు విరెంద్ర నాయక్, విమల మరియు హెల్పింగ్ హాండ్స్ శ్యామ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ స్థాపన కార్యక్రమం

## శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం నందు







**జనసముద్రంన్యూస్, మే 19:**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి క్షేత్రమునందు ఆదివారం ఉదయం 9 గంటల 24 నిమిషములకు ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలోని నూతనముగా ఏర్పాటుచేసిన మందిరములో ఉదయం 3 గంటల నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభించి శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ స్థాపన కార్యక్రమం తర్వాత మహిళా మణులచే కుంకుమ పూజ కార్యక్రమం, లలితాసహస్రనామ పారాయణం, మహా పూర్ణాహుతి అనంతరం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రం నుండి కమిటీ సభ్యులు, నూతనముగా మందిర నిర్మాణం కొరకు సహకరించిన దాతలు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు భక్త మహాశయులు మహిళా భక్తులు అందరూ పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందడం జరిగినది పై పై కార్యక్రమాలను మరియు అన్న ప్రసాద భోజనాలు అనియు ఆర్యవైశ్య నిత్యనదాన సత్ర కమిటీ అధ్యక్షులు మా శెట్టి వెంకటేశ్వర్లు (బుజ్జి), ప్రధాన కార్యదర్శి గ్రంధి విద్యాసాగర్, ట్రెజరర్ రంగయ్య మరియు పాలకవర్గం సభ్యులందరూ కలిసి కార్యక్రమాలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించడం జరిగింది.

# ఈనెల 22న పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు

## పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 19:**

ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఎంపీ పార్థసారథి ,పార్టీ పరిశీలకులు,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప,రాష్ట్ర కమిటీ,నియోజకవర్గ జిల్లా నాయకులు,టీడీపీ ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు,టీడీపీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు .పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి నియోజకవర్గ మినీమహానాడు కార్యక్రమం ప్రారంభిస్తారు.మినీ మహానాడులో ప్రవేశపెట్టనున్న పార్టీ తీర్మానాల గురించి సమావేశం లో చర్చ..పార్టీలో మరణించిన వారికి,మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు మద్దతుగా సంతాపంతెలపాలనినిర్ణయం.

.పుట్టపర్తినియోజకవర్గంలోచేపట్టబోయేకార్యక్రమాలు ,వారిపైకార్యాచరణప్రణాళిక నిర్వహణ ఉంటాయన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి చర్చించి వాటిపై పార్టీ అధిష్టానానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుంది. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని టిడిపి పార్టీ మరియు అనుబంధ కమిటీల నాయకులు,స్థానికప్రజాప్రతినిధులు,టీడీపీనాయకు లు కార్యకర్తలు,టీడీపీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



# సొసైటీ రైతుల సమస్యలు సీఎం దృష్టికి

**- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**
**- వినతి పత్రాలు అందజేస్తున్న రైతులు**



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి, మే 19**

బీపోలవరం ఏజెన్సీలో సొసైటీలలో బకాయిలు ఉన్నరైతులుసమస్యలుముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు.

సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని సొసైటీ రైతులు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. సొసైటీలలో బకాయి ఉన్న రైతులు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించి, చనిపోయిన రైతులు రుణాలు మాఫీ చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు .వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జీలుగుమిల్లి సొసైటీలో ఇద్దరు ఉద్యోగులకు నోటీసులు పంపడం జరిగిందని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,సహకార శాఖ మంత్రి కే అచ్చం నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సొసైటీ రైతుల సమస్యలు పై సమీక్షించనున్నట్లు తెలిపారు. రైతులు దేశానికి వెన్నెముక అయితే రైతులను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. అధికారులతో, నాయకులతో సమీక్షించి సొసైటీ రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, రైతులు ఎంగ్ర రాజేంద్ర, రాయి సుబ్బారావు, వసుమర్తి భీమేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, తూంపాటి దుర్గారావు ,మడి వి నారాయణ, పూసం ముక్కమ్మ, తొట్టి నాగు, బల్ల శ్రీనివాసరావు ,మరో



రెండు వందల మంది రైతులు పాల్గొన్నారు.

# సర్వ సభ్య సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి,జనసముద్రం న్యూస్, మే 19:**

కదిరి పట్టణం మదనపల్లి రోడ్డు పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రజా సమస్యల అర్జీలను స్వకరించి ఆరాదీశారు.

ఈ సమావేశం లో కూటమి నాయకులను,పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకదిరి రూరల్ మండలం ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో వాహనదారులు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలి : అదనపు ఎస్పి నవజ్యోతి మిశ్రా

**జనసముద్రం న్యూస్ తేది19:**

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం రౌ దింతాడ వద్ద ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని ఆర్టిసి బస్సు ఢీకొట్టడంతో జీకే వీధి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ నల్లల చంద్రరావు మృతి చెంది,భార్య కృష్ణవేణి మరో బాబుకి తీవ్ర గాయాలు పాలయ్యారు,

ఈ నేపథ్యంలో చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా హైవే రోడ్లు పనులు నిర్మిన సూపర్వైజర్ తిలక్ తో ప్రమాదాలు నివారణకై చర్యలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు,

అలాగే వర్షాకాలంలో వాహన దారులు పలు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు సురక్షితంగా నడపాలని తెలిపారు,

వాహనాలు దారులు ప్రధానంగా మద్యం సేవించి నడపరాదని,త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని,ఎలిమెంట్ కంపల్సరిగా ధరించాలని, మరియు సెల్ ఫోన్ లో



మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితకు మించి స్పీడ్‌డ్రైవింగ్‌చేయరాదని,మీడియాద్వారాతెలియపరిచారు, ఈకార్యక్రమంలోచింతపల్లిసీఐవినోద్ బాబు పాల్గొన్నారు.

# మదనపల్లెలో పోలీసుల కొత్త రూల్..!

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 19 మే 2025:**

మదనపల్లెలో పోలీసులు కొత్త రూలు తీసు కొచ్చారు. స్థానికబెంగళూరు బస్టాండ్ అడ్డాగా కొందరు వ్యాపారులు రాత్రి ఒంటి గంట అయినా షాపులు, దుకాణాలు, హెూటల్లు తెరచే వ్యాపారాలు కొనసాగించే వారు. పాకిస్తాన్ ఇండియాకు జరిగిన ఆపరేషన్ సింధూర్ పరిణామాల అనంతరం ఎలాంటి అల్లర్లు మదనపల్లెలో జరగకుండా ఉండేందుకు పోలీసులు ఆదివారం నుంచి కొత్త రూల్ తీసుకు వచ్చారు. డీఎస్పీ మహేంద్ర ఆదేశాలతో బెంగుళూరు బస్టాండులో 10గంటలకే



దుకాణాలను పోలీసులు దగ్గరుండి మూపించారు.



# మహిళ హత్యకేసును ఛేదించిన అన్నమయ్య జిల్లా పోలీసులు

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 19 మే :**
కాళ్ళు చేతులు కట్టేసి, మెడకు త్రాడు బిగించి హత్యచేసి, అత్యంత కిరాతకంగా మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆమె హత్యకు కారణమైన ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్. ఎటువంటి ఆనవాళ్లు దొరకకుండా చేశారు. అయితే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో, డాగ్ స్క్వాడ్ ద్వారా, నిందితులను గుర్తించి అరెస్ట్ చేశాం. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ, శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ మదనపల్లి రూరల్ సర్కిల్ రామసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని 11/5/2025 వ తేదీన, చెంబుకూరు ఎలకపల్లి రహదారిలో ఓ మహిళ కాలిన గాయాలతో చనిపోయి ఉందని వీఆర్వో అనూష ఫిర్యాదు మేరకు, రామసముద్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. అంతట కాలిన శరీరం యొక్క కుడి చేతి మీద వున్న పచ్చబొట్టు “యస్మిత” అన్న పేరును గుర్తించి దాని ద్వారా దర్యాప్తు చేయగా పోలీసువారి విచారణలో హత్య కాబడ్డ మహిళ బూసిపల్లి శివమ్మ (వయస్సు 27 సం.) భర్త వెంకటరమణ, జంగాలపల్లి వేంపల్లి పంచాయతీ, మదనపల్లి మండలం గా గుర్తించారు, మదనపల్లి టౌన్, ఈశ్వరమ్మ కాలనీకి చెందిన సంతోష్ అనే వ్యక్తితో వెల్లిపోయిందన్న కారణముతో ఆమె మీద కక్ష పెంచుకొని, ముద్దాయిలు ఆమె కాళ్ళు, చేతులను తాళ్లతో బంధించి, త్రాడు గొంతుకు బిగించి చంపేసి, ఎటువంటి ఆధారాలు లేకుండా చేయుటకు, చనిపోయిన మహిళపైన పెట్రోల్ పోసి నిప్పంటించిఅతిభయంకరంగా,అత్యంతకిరాతకంగా. . హత్య చేసిన కేసును, మదనపల్లి రూరల్ సర్కిల్



పోలీసులు ఛేధించారు. మదనపల్లి డిఎస్పీ యస్, మహేంద్ర, మదనపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ఏ, సత్యనారాయణ,రామసముద్రంయస్ఐ.జి.రవికుమార్ మరియు వారి సిబ్బంది చాకచక్యంగా ముగ్గురు ముద్దాయిలనురామసముద్రంతాసిల్దార్ కార్యాలయం దగ్గర అరెస్టు చేశారు. వారు నిన్నటి దినం అనగా 18.05.2025 సా.5.00 గం.లకు రామసముద్రం విఆర్ఓ సమక్షంలో నేరం ఒప్పుకొని అరెస్టు కాబడ్డారు. అరెస్టు చేసిన ముద్దాయిల వివరాలు.(1) యం. నీలావతి (వయసు 37 సం.) భర్త మునేష్ , కులం ఏకిల నాయుడు, దొమ్మసంద్ర, బెంగళూరు కర్ణాటక రాష్ట్రం, స్వస్థలం జంగాలపల్లి వేంపల్లి పంచాయతీ మదనపల్లి మండలం అన్నమయ్య జిల్లా. (2) కన్నె మదుగు గణేష్ (వయసు 25 సం.లు) తండ్రి. నాగరాజు, కులం ఏకిల నాయుడు, గుండే వారిపల్లి, నడింపల్లి పంచాయతీ, రామసముద్రం మండలం అన్నమయ్య జిల్లా. (3) హెచ్.వి.గోపాల్ (వయసు 42 సం.లు) తండ్రి లేట్, వెంకటస్వామి, కులం యస్సీ/మాల, డోర్ నెంబర్ 244, అంబేద్కర్ కాలనీ బి.హొసహళ్ళి, సజ్జాపురం, బెంగుళూరు కర్ణాటక రాష్ట్రం. పై ముగ్గురిని అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన రెండు లీటర్ల పెట్రోల్ బాటిల్స్ రెండింటిని, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకోవడం జరిగింది, ముద్దాయిలను స్వాధీన పరుచుకున్న వస్తువులను పుంగనూరు న్యాయస్థానం వారి ముందు హాజరు పరుస్తాం. ఎటువంటి ఆధారాలు, ఆనవాళ్లు లేకుండా వివాహిత మహిళను హత్య చేసిన దుండగులను అతి చాకచక్యంగా, టెక్నికల్ టీం, డాగ్ స్క్వాడ్ వారి సహకారంతో కేసును చేధించడం జరిగిందని, అతి తక్కువ సమయంలో ఈ కేసు ఛేదించిన మదనపల్లి డిఎస్పి, మదనపల్లి రూరల్ సీఐ, రామసముద్రం ఎస్ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు అభినందించారు.

# 20వ తేదీ నుంచి ఉపాధ్యాయులకు వృత్యాంత్తర శిక్షణ:-ఎంఈఓ గోప్యానాయక్

**జనసముద్రం న్యూస్ మే 19: డిండి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ రాష్ట్రస్థాయిలో మరియు మండల స్థాయిలో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలంలోని ఉపాధ్యాయులకు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇవ్వబడుతుందని మండల విద్యాధికారి గోప్యా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తగా ఆన్లైన్లోనే జియో టాకింగ్ ఆధారిత హాజరును ఉపాధ్యాయుల నుంచి ఐదు రోజుల శిక్షణ అనంతరం ఆన్లైన్లోనే హాజరు



సర్టిఫికెట్ వస్తుంది అని తెలిపారు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఎఫ్ ఎల్ ఎన్ మాడుల్స్ తమ వెంట తీసుకొని రావాలని సూచించారు.ఉదయం ఎఫ్ ఎల్ ఎన్ యాప్ లో అటెండెన్స్ చెక్ ఇన్ మరియు చెక్ అవుట్ చేయవలసి ఉంటుందని, మొదటి రోజు ప్రీ టెస్ట్ మరియు చివరి రోజు టెస్ట్ రాయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.పూర్తి శిక్షణ రోజులు హాజరైన వారికి మాత్రమే సర్టిఫికెట్ వస్తుందని హాజరు కాని వారికి డిఇఓ ద్వారా షోకాస్ నోటీసులువస్తాయని తెలిపారు.
ఉపాధ్యాయులందరూసరైనసమయానికిహాజరుకావాలని,శిక్షణ శిబిరంలోనే మధ్యాహ్నం భోజన వసతి కల్పించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు ముంపు రైతులతో ఆర్డిఓ సమావేశం

**జన సముద్రం న్యూస్,**
**కోహెడ మే 19:( కోహెడ ప్రసాదరావు )**
హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టులో ఎడమ కాలువనిర్మాణం నిమిత్తం భూములు సేకరిస్తున్న రైతులకు సంబంధించి సంబంధించిన విషయాలపై ఆర్డిఓ రామ్మూర్తి సోమవారం సమావేశం నిర్వహించారు. సిద్దిపేటజిల్లాకొహెడమండలంలోని నారాయణ పూర్,నకిరే కొమ్ముల వింజపల్లి, సముద్రాల గ్రామాల రైతులకు కాలువలో పోతున్న విస్తీర్ణము, పేర్లు గాని ఏమైనా స్ట్రక్చర్స్ అనగా నివాస గృహములు గాని పైప్ లైన్లు గాని పశువుల కొట్టాలు చెట్లు గాని ఏమైనా తప్పిపోయిన అంశాలను తిరిగి తెలియచేయాలని నోటీసులు ఇచి సోమవారం అవార్డు ఎంక్వేరీ అనే కార్యక్రమం




క్రింద నాలుగు గ్రామాల రైతులకు సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించడం జరిగింది .
ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తూ ఇట్టి కెనాల్ కాలువల్ల రేపు రాబోవు రోజులలో ఇట్టి కెనాల్ తో ప్రజలకు చాలా లాభం జరుగుతుంద ని తెలిపారు.
ఇట్టి కెనాల్ కాల్వ వల్ల రైతులకు జరుగు నష్టం పైన మీకు ఉన్న అభ్యంతరంలో పైన తెలుపగలరని కోరినారు.అట్టి వివరముల పైన రెవిన్యూ డివిజనల్ అధికారి క్లుప్తంగా వివరించినారు. ఇట్టి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డి ఈ శ్రీమతి రేష్మ , ఏ ఈ ఈ శ్రీనాథ్ ,డిప్యూటీ తహసిల్దార్ అరవింద్, కొహెడ మండల సీనియర్ సహాయకులు ఆకుల రాములు, మండల గిర్దవార్ బూడిద ఎల్లయ్య రెవెన్యూ సిబ్బంది మరియు నాలుగు గ్రామాల రైతులు హాజరైనారు.
వారి అభ్యంతరాలను, అనుమానాలను అధికారు లు నివృత్తి చేయగానే సంతృప్తి చెందారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# పాము కాటుకు రైతు కూలీ మృతి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 19**
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన వీరబల్లి వెంకటరమణ (45) రైతు కూలీ ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో నిద్ర వస్తుండగా పాముకాటు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు వివరాలలోకి వెళ్ళగా రెడ్డివారిపల్లెలో నివాసం ఉంటూ చుట్టుపక్కల రైతులకు ఏవైనా పనులు ఉంటే కూలి పనికి, ట్రాక్టర్ పనికి వెళ్లి జీవనం సాగించేవాడు యధావిధిగా పనికి వెళ్లి ఆదివారం సాయంకాలం నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి పూట కట్లపాము ఇంట్లో కాటు వేసిందని ఆ పామును కూడా గుర్తించి చంపేశామని వైద్య పరీక్షలనిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తాలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు మృతుడు వెంకటరమణకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు బ్రతుకుతెరువు కోసం భార్య కువైట్ కు వెళ్ళిందని





తెలియజేశారు కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబంపోషణభారమవుతుందని పిల్లల అనాధలైనారని బంధువులు ఊరి ప్రజలు వాపోయారు వెంకటరమణ మరణంతోరెడ్డివారిపల్లెలోవిషాదఛాయలుఅలుముకున్నాయి

# నాగార్జునసాగర్ కుడి కాలవ పనులలో నాణ్యతను పాటించాలి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

**- పల్నాడు జిల్లా కలెక్టర్ కి నాగార్జునసాగర్ కుడికాలువలో జరుగుతున్న పనులు గురించి మెమోరాండాన్ని సమర్పించిన సిపిఐ రైతు సంఘం నాయకులు**

**జనసముద్రంన్యూస్, మే 19, నర్సరావుపేట :**
ఆదివారం నాగార్జునసాగర్ కుడి కాలువలో పనులలో నాణ్యతపాటించాలని,నిధులను సద్వినియోగం చేయాలని అదేవిధంగారైతులకు పొలాల్లో వెళ్లేందుకు రహదారులను ఏర్పాటుచేయాలని,పిచ్చి,తుమ్మమొక్కలను తొలగించాలని, పాడైపోయిన మేజర్లను మైనర్లను మరియు తూములను రిపేర్ చేయాలని, పడిపోయినటువం డ్రాప్స్ ను నిర్మించాలని, చివరి ఆయకట్టు వరకు కాలువలను బాగు చేయించి నీరు అందించాలని కాసా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు




ఉప్పలపాటిరంగయ్య, రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి,అబ్రహాం,మల్లితదితరులుపాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీకి ఎంపీ,ఎమ్మెల్యే శుభాకాంక్షలు..!



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ , మే 19.**
కారంపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలుగా పేట సన్నెగండ్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవిని ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా లో ఉన్న నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లను వైస్ ఎంపీపీ రమాదేవి కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.
తన ఎంపికకు సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు, పార్టీ సీనియర్లకు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


# విద్యాలయాల ఆధునీకరణే ప్రభుత్వ లక్ష్యం..! -మంత్రి గొట్టిపాటి రవికుమార్

**పల్నాడు బ్యూరో,జనసముద్రం న్యూస్,మే19 :**
విద్యాలయాలను పెద్ద ఎత్తున ఆధునీకరించి, విద్యకు పెద్దపేట వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పల్నాడు జిల్లా మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 2 కోట్ల, 55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న అదనపు గదులకు మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు శంకుస్థాపన చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాలన్నీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నత ఫలితాలతో గొప్ప పురోగతిని సాధిస్తున్నాయని వారు గుర్తు చేశారు.



ఈకార్యక్రమంలోపాఠశాలసిబ్బంది,కారంపూడి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగిపల్లి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు






**జనసముద్రం న్యూస్, జైపూర్ మే 19:**
జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో సోమవారం రోజున సీసీ కెమెరాలను జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ వెంకటేశ్వర్ ప్రారంభించారు, జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ వెంకటేశ్వర్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సీసీ కెమెరా లో జరిగిన సంఘటన నిక్షిప్తమై ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు గంగిపల్లి గ్రామస్తులను జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ వెంకటేశ్వర్ అభినందించారు,
ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్, గ్రామస్తులు పాలమాకుల లింగారెడ్డి, నరెడ్ల రాజిరెడ్డి, శీలం వెంకటేష్, పాలమాకుల రాజబాబు రెడ్డి, రిక్కుల లక్ష్మీనారాయణ, జలంపల్లి బానేశ్ పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram